RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 08 పేజీలు: 08 ఆదివారం 22 జూన్ 2025



## 9 ఎకరాల వరకు రైతు భరోసా డబ్బులు జమ...

ప్రజా గొంతుక డెస్క్ శుక్రవారం వరకు 7 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. తాజాగా శనివారం రోజున 9 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంక్ అకౌంట్లలో రైతు భరోసా నిధులను జమ చేసింది. 1,06,516 మంది రైతులకు చెందిన 7.67 లక్షల ఎకరాలకు సంబంధించి 460.24 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టుగా ప్రభుత్వం తెలిపింది. దీంతో రైతు భరోసా కింద గత ఐదు రోజులలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 66.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 7770.83 కోట్లను జమ చేసింది.మొత్తంగా రైతు భరోసా కింద రూ. 9 వేల కోట్లను 9 రోజుల్లో రైతుల ఖాతాలలో జమ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొలి రోజైన సోమవారం రోజున రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు ప్రభుత్వం జమ చేసింది. 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు 2,349.83 కోట్లు జమచేసినట్టుగా తెలిపింది.

## యోగాంధ్రకు గిన్నిస్ వరల్డ్ రికార్డు



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం ఈ యోగా ఈవెంట్‌ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. దీనిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకునే విధంగా కార్యక్రమాన్ని ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే 25 వేల మంది గిరిజన స్టూడెంట్స్‌తో 108 నిమిషాలపాటు 108 సూర్య నమస్కారాలతో విశాఖలో జరిగిన మెగా యోగా ఈవెంట్ గిన్నిస్ రికార్డ్ క్రియేట్ చేసింది. గతంలో సూరత్‌లో రికార్డును ఏపీ అధిగమించింది. గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు చేశారని ఆయన తెలిపారు. ఇలా ఒకేసమయంలో అత్యధిక మంది సూర్య నమస్కారాలు చేస్తున్న రికార్డును క్రియేట్ చేయాలనుకున్నామని చంద్రబాబు అన్నారు. యోగా అంతర్జాతీయ స్థాయికి చేరడానికి ప్రధాని నరేంద్ర మోదీనే ప్రధాన కారణమని ఆయన తెలిపారు.

## డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది.మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్ధిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది. త్వరలో హెచ్ఐవీ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఆమోదించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్ఐవీ భాదితులు దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో అన్నిరకాల నూతన పెన్షన్‌దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఆర్థిక శాఖ అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు ఇవ్వనుంది. పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.



## బిహార్‌లో పెన్షన్ల పెంపు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర సామాజిక భద్రతా పెన్షన్ పథకంలో రూ. 1100 లకు పెంచుతున్నట్లు బిహార్ సీఎం నితీష్ కుమార్ శనివారం ఎక్స్ ట్విటర్ లో ప్రకటించారు.ఇప్పటి వరకు రూ.400 అందుతుండగా పెంచిన పెన్షన్ జులై నెల నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా 1.09 కోట్ల లబ్ధిదారులకు లాభం చేకూర్చనుంది.



## అన్నింటికీ ఒకటే ఎమర్జెన్సీ నెంబర్.

ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చింది. ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే టోల్‌ఫ్రీ నంబర్ - 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఇప్పటి వరకు పోలీస్ సహాయం (100), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181).. బాలల హక్కుల పరిరక్షణ (1098), ప్రకృతి విపత్తుల (1077) వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు.అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ - 112 కొనసాగనుంది. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా.. సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి రాష్ట్రంలో 112 నంబర్‌ను యాక్టివ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. 112 నంబర్‌కు ఫోన్ చేయగానే, కాల్ కేంద్రం లొకేషన్‌ను జీపీఎస్ ఆధారంగా ట్రాక్ చేసి.. సంబంధిత పోలీస్ స్టేషన్, అంబులెన్స్ లేదా ఫైర్ సర్వీసులకు సమాచారం పంపుతుంది.అత్యవసర పరిస్థితుల్లో రిస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతులు, టెక్నాలజీ టూల్స్‌తో వ్యవస్థను అప్‌గ్రేడ్ చేశారు. కాల్‌కు స్పందించడానికి ప్రత్యేకంగా ట్రెయిన్డ్ సిబ్బంది 24/7 విధులలో నియమితులయ్యారు

112 Emergency Response Support System

One India, One Emergency Number 112

## ఇజ్రాయెల్‌తో యుద్ధం మధ్య భారీ భూకంపం

ప్రజా గొంతుక డెస్క్ ఇరాన్,ఇజ్రాయెల్‌తో యుద్ధం జరుగుతున్న సమయంలో శుక్రవారం (జూన్ 20) ఇరాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఇరాన్-ఇజ్రాయెల్ శనివారం మరోసారి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నాయి. ఒక రోజు ముందే, టెహ్రాన్ ముప్పు సమయంలో తన అణు కార్యక్రమంపై చర్చలు జరపబోమని చెప్పింది. యూరోపియన్ దేశాలు రెండు వైపుల మధ్య శాంతి చర్చల కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నాయి.శుక్రవారం ఉత్తర ఇరాన్‌లోని సెమ్నాన్ ప్రాంతంలో 5.1 తీవ్రతతో కూడిన శక్తివంతమైన భూకంపం సంభవించింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025

# మానసిక ప్రశాంతతకు యోగా

## జీవన విధానంలో మార్పుకు శ్రీకారం

రామకృష్ణాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్ సింగ్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో సింగరేణి ఠాగూర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా డే దినోత్సవం ఘనంగా నిర్వహించినారు భారత ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు యోగ అనేది ఒక ప్రాచీన భారతీయ సంప్రదాయం ఇది శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది యోగా సాధన ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు ఏకాగ్రత పెంచవచ్చు మరియు మనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ రాజశేఖర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ బంగారి వేణుగోపాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కలదర్ రెడ్డి తోట పద్మ కట్ట ఈశ్వర చారి కళ్యాణపు రమేష్ పోషం చంద్రమౌళి బద్రి సతీష్ లక్ష్మన్ వేముల ప్రసాద్ మరియు సీనియర్ యోగ నేదూరి ఐలయ్య తిరుపతిరెడ్డి నూనె శ్రీనివాస్ రాజేశం తదితరులు పాల్గొన్నారు

# టీయుజేఏసీ ఆధ్వర్యంలో ప్రొ.జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు

వలిగొండ జున్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి.




వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించారు ఈ సందర్భంగా టీయుజేఏసీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించారని ఆయన కొనియాడారు జయశంకర్ సార్ ఆశ సాధన కోసం తెలంగాణ ఉద్యమకాల జాయింట్ యాక్షన్ కమిటీ పని చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు వరికుప్పల మల్లేశం కాసుల కృష్ణ రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్.మండల అధ్యక్షులు గాజుల యాదగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ కొత్త రామచందర్. ఈతప మల్లేశం. గంధ మల్ల గోపాలు జోగు యాదయ్య. నరసింహ. గంధ మల్ల శ్రీనివాస్. దామోదర్. భూపతి రాములు. తదితరులు పాల్గొన్నారు.




# టైం పాఠశాలలో ఘనంగా 11వ

## అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:: జూన్:21

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా మున్సిపాలిటీ టైం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలను పాఠశాల డైరెక్టర్లు మంద నరేందర్ రెడ్డి , కత్తి కోటిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యోగాసనాల్లో భాగంగా 12 యోగాసనాలు ప్రదర్శించారు సూర్య నమస్కారాల్లో భాగంగా పద్మాసనం, సుఖాసనం ,వజ్రాసనం, వృక్షాసనం, భుజంగాసనం, ధనురాసనం ,చక్రాసనం, హస్తపాదాసనం, సిద్ధాసనం, వలాసనం ,త్రికోణాసనం, పర్వతాసనం ,మొదలైన ఆసనాలు, విద్యార్థులచే చాలా చక్కగా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ వర్ష మాట్లాడుతూ ఈ యోగాసనాల వల్ల విద్యార్థులలో శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకోవడానికి దోహదపడే ఉపయోగాలు ఉన్నాయని మరియు ప్రతినిత్యం ఇలాంటి యోగాసనాలు చేయటం వల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది, పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యం గా తయారవ్వడానికి ఆస్కారం ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలు జ్ఞాపకశక్తి మెరుగవుతూ చక్కని విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఇంటర్ నేషనల్ యోగా డే సందర్భంగా ఎం.జె.పి.టి బాయ్స్ స్కూల్ లో యోగా కార్యక్రమలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కొత్తగూడెం ఎం.జె.పి.టి బాయ్స్ స్కూల్ యందు ఇంటర్ నేషనల్ యోగా డే సందర్భంగా యోగా కార్యక్రమలు ఘనంగా జరిగాయి.యోగతోనే మనసిక శారీరక ఆరోగ్యన్ని మెరుగు పరుచుకొవచ్చని శ్రీనికి బలం మరియు ఏకాగ్రతను పెంచి ఒత్తిడిని తగ్గిస్తాయని ప్రతి రోజు ఉదయం యోగ పి.డి.సుధాకర్ విద్యార్థులకు నేర్పిస్తారు.ప్రష్మి పాల్ , రాంసింగ్, ఎటిపి పిరోజ్ సుల్తాన తెలియ జేసారు.రకాల యోగ ఆసనాలతోవిద్యార్థులు అనేక ఆకట్టుకున్నారు విద్యార్థులను పి.డి. సుధాకర్,నీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మధుర నగర్ బస్తీ దావఖానలో ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమం

వినాయక నగర్ యూపీహెచ్సీ సిహెచ్ఓ రాము ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మధుర నగర్ బస్తీ దావఖానలో ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమం వినాయక నగర్ యూపీహెచ్సీ సిహెచ్ఓ రాము ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగా ఆసనాలు చేయించి, ప్రతి వ్యక్తి ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా దృఢపడుతారు అని ఆయన అన్నారు. ప్రతిరోజు ప్రతి మనిషి నడక నడవడం వలన, ధ్యానం చేయడం, ప్రాణాయం చేయడం, అలోమా విలోమా చేయడం వలన, మనిషి యొక్క ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా , జీవితం యొక్క లైఫ్ పొడిగించబడుతుంది అనీ తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు శారీరక యోగాసములతో పాటు ధ్యానం కూడా చేయాలని తెలిపారు.హెల్త్ సూపర్వైజర్ జానకమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా వాకింగ్ చేస్తూ, యోగాసనాలు చేస్తూ, ధ్యానము తప్పకుండా చేయాలని ఆమె అన్నారు. యోగాసనులతో పాటు ప్రతి మనిషి 45 సంవత్సరములు దాటిన తర్వాత , తను తీసుకునే ఆహారపు అలవాటులను మార్చుకోవాలని అన్నారు.45 సంవత్సరముల తర్వాత మాంసాహారం తక్కువ చేసి శాఖాహారం ఎక్కువగా తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు బాగా తీసుకోవాలని ఆమె అన్నారు. శాకాహారము తీసుకుంటూ,జీవన శైలిని మార్చుకున్నట్లయితే ప్రతి మనిషి ఎక్కువ కాలం జీవించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ,ఆశ వర్కర్లు సరిత,యాకలక్ష్మి,ఝాన్సీ,స్వరూప,జ్యోతి, మహిళలు,కాలనీ వాసులు,యువజన సంఘం నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీకి మునుగోడు

## నియోజకవర్గంలో బలమైన అవకాశాలు

## పొలిట్బ్యూరో సభ్యుడు బొక్కని నరసింహులు

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలం వేల్మకన్న గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గోసుకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బొక్కని నరసింహులు గారిని మర్యాదపూర్వకంగా కలిసినారు.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని నాయకులు కొలన వేణుగోపాల్ రెడ్డి, గోసుకొండ వెంకటేష్ లతో సమావేశమై, రాబోయే సంస్థాగత ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

# మందమర్రి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా మందమరి జనరల్ మేనేజర్ దేవేందర్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మందమర్రి పట్టణంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి సహకారంతో, యోగా గురువులు మల్కల్ల శంకర్ ఆధ్వర్యంలో మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో యోగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి జనరల్ మేనేజర్ దేవేందర్ సీఐ శశిధర్ రెడ్డి పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ మందమర్రి,, కాసిపేట ఎస్సైలు రాజశేఖర్ ప్రవీణ్ కుమార్ , సివిల్ ఎస్ ఈ రాములు గుర్తింపు సంఘం నాయకులు సలేంద్ర సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్ బిజెపి నాయకులు డివి దీక్షితులు , అందుగుల శ్రీనివాస్ సప్పిడి నరేష్ టిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్ ఓ రాజశేఖర్ ఎండి అబ్బాస్ గారు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గురు ప్రసాద్ పాల్గొని ముందుగా పతాంజలి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసినారు అనంతరం యోగా గురువు శంకర్ సూచనలతో యోగ ఆసనాలు మరియు యోగ విన్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనరల్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో ఉపయోగపడుతుందని అందరూ ప్రతిరోజు కనీసం రెండు గంటల సమయాన్ని కేటాయించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకొని పరిపూర్ణ ఆయుష్షుతో జీవించాలని సూచించారు. మరియు స్థానిక సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ 2014లో ఐక్యరాజ్యసమితిలో యోగాను ప్రపంచ యోగా దినోత్సవం గా ప్రకటించడానికి ప్రధాని నరేంద్ర మోడీ గారు సూచించిన మేరకు జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా గత 11 సంవత్సరాలుగా జరుపుకోవడం జరుగుతుందని, ఆరోగ్యానికి పూర్తి రక్షణ యోగ తోనే సాధ్యమైతుందని సూచిస్తూ, ముఖ్యంగా యువత పెడదారి పడకుండా, ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకుండా మరియు డ్రగ్స్ పైన అవగాహన కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఈరోజు నుంచి వారం రోజులు అవగాహన కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం యోగ సభ్యులు సన్మానించుకోవడం సన్మానించినారు ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, యోగ అభిమానులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

ఆదివారం 22
జూన్ 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ధనం ఐశ్వర్యం ఆనందం కంటే యోగతో కూడిన ఆరోగ్యం ముఖ్యమైనది

– ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ సుచిత్ర లోని డెకథ్లాన్ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నదీమ్ రాయ్ ఆహ్వానం మేరకు “స్టాలియన్ స్ట్రీమ్ ఫిట్నెస్ అండ్ డెకథ్లాన్, నవయుగ్ డిజిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రపంచానికి మంచి ఆరోగ్య, అలవాట్లను అందించింది భారత దేశమేనని, యోగ అభ్యాసన ద్వారా ఫిజికల్లీ, మెంటల్లి, ఎమోషనల్లీ, సైకలాజికల్లీ ఫిట్ గా ఉంటామని తద్వారా చేసే ప్రతీ పనిలో విజయం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ నరసింహ, స్టాలియన్ ఫిట్నెస్ నిర్వాహకులు సురేష్, అభిషేక్, నవయుగ్ డిజిటల్ నిర్వాహకులు హర్ష అండ్ బిజిత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి 8వ వార్డు గద్దెరాగడిలో మెటల్ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





రామకృష్ణాపూర్ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దెరాగడి విలేజ్ రోడ్డుకు 5 లక్షల పట్టణ ప్రగతి,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 315 మీటర్ల మెటల్ రోడ్డు పనులను పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పిన్నింటి రఘునాథ్ రెడ్డి, 8వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక,ఉపాధి కల్పన,గనులు, జియోలజి మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డుకి మున్సిపల్ జనరల్ నిధుల నుంచి రూ.8 లక్షల శాంక్షన్ చేయించారని వాటితో మెటల్ రోడ్డు మరియు సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్నామని తెలియజేస్తూ మంత్రి కి కృతజ్ఞతలను తెలిపారు.క్యాతనపల్లి 7,8,9,10 వార్డులలో గత 18 నెలల నుంచి మంత్రి చొరవ తో డ్రైనేజీ నాలాలు, సీసీ రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేయిస్తున్నారని,మౌలిక సదుపాయలకు మొదటి ప్రాధాన్యత ను కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ గద్దెరాగడి కాంగ్రెస్ నాయకులు ఆకుల వెంకటస్వామి,పందిరి లింగయ్య, కుర్మ సుగుణాకర్,కునారపు శివ, కుర్మ సురేందర్,ఉటూరి చంద్రయ్య,కనకం వెంకటేశ్వర్లు,అనవేణి సత్యం,బింగి రమేష్,గుర్రం లక్ష్మణ్,పోలవేణి చందు,చాపిడి సందీప్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న - మార్కెట్ కమిటీ చైర్మన్

పదే పదే యూట్యూబ్ గాళ్లు అంటూ చిన్న చూపు చైర్మన్ కు వ్యతిరేకంగా వార్తలు రాసిన వారిపై అక్రమ కేసులు పెట్టించే కుట్ర

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)




పరిగి నియోజకవర్గ, అవినీతి అక్రమాల పై కొందరు అధికార పార్టీ నాయకుల పని తీరును ఎత్తిచూపుతూ నిరంతరం వారిని ప్రశ్నిస్తూ వార్తలు రాస్తున్న జర్నలిస్టులను బెదిరింపులకు గురి చేస్తూ వారిపై అక్రమ కేసులు పెట్టించే ప్రయత్నం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్. ఈనెల 19 గురువారం నాడు హ్యూమెన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుసైని,జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రోటోకాల్,విషయంలో అధికారులను పక్కనపెట్టి వివిధ హోదాలో ఉన్న నాయకులకు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు ప్రత్యేకత ఇస్తున్నారు.ఇది చట్టంలో ఎక్కడ లేదు అంటూ ఖండించడం జరిగింది.ఇట్టి వార్తను మీ పత్రికల్లో ప్రచురించండి అంటూ జర్నలిస్టులను కోరగా దీనికి సంబంధించి కొందరు జర్నలిస్టులు,ఇట్టి వార్త ఆయా దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.దీనిలో భాగంగా జిల్లాలో ఉన్నటువంటి మార్కెట్ కమిటీ చైర్మన్ లనే కాకుండా ఆయా పార్టీల్లో వివిధ హోదాలో ఉన్న నాయకులను ఉద్దేశించి వార్త రాస్తే జిల్లాలో నేనొక్కడినే మార్కెట్ కమిటీ చైర్మన్ ని ఉన్న అన్నట్టు వార్త కవర్ చేసిన జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ,వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి అక్రమ కేసులు,పెట్టించే ప్రయత్నం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న వార్త రాసినటువంటి జర్నలిస్టులు,పదే పదే వాళ్ళు యూట్యూబ్ గాళ్లు చిన్న పేపర్ వాళ్ళు ఏం చేయరు. అంటూ కించపరుస్తూ వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడమే కాకుండా వార్తలు రాసిన వారికి వారి అనుచరులతో ఫోను చేసి జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడిన మార్కెట్ కమిటీ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల్కచర్ల ప్రెస్ క్లబ్ 1 కమిటీ ఆధ్వర్యంలో కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుల్కచర్ల మండలంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనే వ్యక్తి వ్యక్తిగతంగా మాపై కక్షపూరితంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆ వార్త ఓ మండలానికి సంబంధించింది కాదు,జిల్లాకు సంబంధించిన వార్త, జిల్లాలో ఏ మార్కెట్ కమిటీ చైర్మన్లకు లేని నొప్పి ఈయనకు ఎందుకు జిల్లా వ్యాప్తంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా అతను ఒక్కడే కొనసాగుతున్నాడా సమాధానం చెప్పాలి.ప్రభుత్వం చేపడుతున్న సమావేశాలకు వెళ్లేటప్పుడు ప్రోటోకాల్ పాటించడం లేదని తానంతట తానే ఒప్పుకున్నట్టుంది ఆయన వ్యవహారం అంటూ ఎద్దేవా చేశారు,అధికార మదంతో రెచ్చిపోతూ,కొందరు జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ పదే పదే యూట్యూబర్లు అంటూ వాళ్ళని ఏలానా చేసినట్టు మాట్లాడడం కరెక్టు కాదన్నారు,అంటే అధికారం మాదే మేము ఏం చేసినా ఏం చెప్పినా నడుస్తది అనే ఉద్దేశంతో రెచ్చిపోతున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు,ఆ వార్తలో ప్రత్యేకంగా మీ పేరు ఎక్కడైనా రాశారా అసలు అది మీరు గమనించారా రాష్ట్రంలో జిల్లాలో మీరు ఒక్కరే మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొనసాగుతున్నారా ప్రోటోకాల్ విషయంలో ఖండించిన వ్యక్తిని ప్రశ్నించే ధైర్యం మీకు లేదా,మీరు ఏదైనా అడగాలి అనుకుంటే ప్రోటోకాల్ విషయంపై ఖండిస్తూ ఈ వార్త కవర్ చేయమని జర్నలిస్టులను కోరిన వ్యక్తిని మీరు ప్రశ్నించాలి. అలాంటి వారిని పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం సర్వీస్ పనిచేస్తున్న జర్నలిస్టులపై మీ రాజకీయ బుద్ధులు చూపడం సరైన పద్ధతి కాదన్నారు,ఇప్పటికైనా మీ తీరు మార్చుకొని అందర్నీ సమానంగా చూడాలన్నారు.కక్షపూరితంగానే జర్నలిస్టులపై పోలీసులకు ఫిర్యాదుతెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించిన వారిపై పెడుతున్న అక్రమ కేసుల పట్ల నిరంతరం అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాసిన వారిని మాత్రమే వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ.. బెదిరింపులకు పాల్పడుతూ, మండలంలో నేనే రాజు నేనే మంత్రి అన్నట్టు వ్యవహరిస్తున్నాడు కుల్కచర్ల మండలంలో కొనసాగుతున్న అక్రమ వ్యాపారాలపై వార్తలు రాయడమే కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుపోవడం జరిగింది ఇట్టి విషయంపై వారు మా వాళ్ల వారు ఆ దందా చేస్తే మీకేమవుతుంది మీకు ఏం అవసరం మీకేం సంబంధం అంటూ కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులను బెదిరించడం జరిగింది.ఇదే కాకుండా వాళ్లేంది యూట్యూబ్ ఛానల్ వాళ్ళు వాళ్ల నుండి జరిగేది ఏమీ లేదు మీరు వారికి భయపడవలసిన అవసరం లేదు దర్జాగా మీ అక్రమ వ్యాపారాలు మీరు కొనసాగించండి అంటూ వాళ్ళని ప్రోత్సహిస్తారా అన్నారు. అధికార మదంతో మీరు ఇలాగే జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతాం అక్రమ కేసులు పెట్టి ఇస్తామంటే ఊరుకునేది లేదు అంటూ హెచ్చరించారు.



# ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మెడికల్ కళాశాలలో ప్రత్యేక యోగా శిక్షణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

నాగర్‌కర్నూల్, జూన్ 21: మారుతున్న జీవన శైలి, పని ఒత్తిడి వల్ల ప్రజల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, వాటిని అధిగమించేందుకు ప్రతి రోజు యోగా చేయడం అనివార్యమని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరణలో వైద్య విద్యార్థులతో కలిసి నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, 400 మందికి పైగా వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.యోగా గురువులు రాము, సుధాకర్‌ల నేతృత్వంలో విద్యార్థులు యోగాభ్యాసం చేశారు. అనంతరం ప్రసంగించిన డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ, “యాంత్రిక జీవనశైలి వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువ. అందుకే ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శరీర ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తిని పొందవచ్చు” అని సూచించారు. 2014లో భారత ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జూన్ 21వ తేదీని ప్రపంచ యోగా దినోత్సవంగా పాటించనుందని, ఆ తేదీన సూర్యకాంతి ఎక్కువసేపు ఉండడం వల్లే దానిని ఎంచుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా యోగాలో పాల్గొన్న వైద్య విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.





# మాకేర్ కన్సర్ సేవా సంస్థ ఆధ్వర్యంలోసహాయకార్యక్రమాలు

దూదేకుల సంఘం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్

ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిధి జూన్ 21 )

మా కేర్ మరియు కన్సర్న్ సేవా సంస్థ సహాయ కార్యక్రమాల్లో భాగంగా అల్లాహుతాల కల్పించిన అవకాశంతో హైదరాబాద్ పాత బస్తీ స్కూల్లోని అనాధ విద్యార్థులకు స్కూలు పాఠ్య పుస్తకాలు, మరియునోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగినది.ఈ సహాయ కార్యక్రమంలో షేక్ సత్తార్ సాహెబ్ తో పాటు జర్నలిస్ట్ మొహమ్మద్ యూనస్ పాల్గొనడం జరిగినది.




# యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది

అనురాధ ఫౌండేషన్ చైర్‌పర్సన్ అనురాధ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో అనురాధ ఫౌండేషన్ చైర్‌పర్సన్ అనురాధ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %–% “యోగా ద్వారా వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. ‘నేను’ అనే భావన తొలగి, ‘మనం’ అనే భావన పెరుగుతుంది. అది మానవత్వాన్ని బలపరుస్తుంది” అని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక స్థితి, మానసిక శాంతి కోసం యోగా చాలా ఉపయోగకరమని ఆమె అన్నారు. యోగాసనాలు చేయడం వల్ల అశాంతి, అస్థిరతలు తొలగి శాంతి, స్థిరత్వం వస్తాయని చెప్పారు. ప్రతి రోజూ నియమంతో యోగా చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడివై –2025) సందర్భంగా శాస్త్రవేత్త ‘ఎఫ్’ డాక్టర్ సుందరియ కొండ సమక్షంలో ఎమ్మెస్ఎ్యఏఏ పాల్గొని యోగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా విద్యార్థులు, యువతులు పాల్గొని యోగాసనాలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025



# యోగ ద్వారా ఒత్తిడిని తట్టుకునే శక్తిని పొందవచ్చు

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కేజీబీవీ కళాశాలలో ప్రత్యేక యోగా కార్యక్రమం.కేజీబీవీ స్పెషల్ అధికారి దేవికిషన్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో స్పెషల్ అధికారి దేవికిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు యోగ కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి,పని ఒత్తిడి వల్ల విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. వాటిని అధిగమించేందుకు ప్రతి రోజు విద్యార్థులు 30 నిముషాలు యోగా చేయడానికి ఇష్టపడాలని అన్నారు."యాంత్రిక జీవనశైలి వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువ. అందుకే ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శరీర ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి,ఒత్తిడిని తట్టుకునే శక్తిని పొందవచ్చు" అని సూచించారు. 2014లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జూన్ 21వ తేదీని ప్రపంచ యోగా దినోత్సవంగా పాటించనుందని తెలిపారు.నేడు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి యోగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:21

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా స్థానిక కృష్ణవేణి పాఠశాలలో.యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ.యోగా గురువుపతంజలి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులుఅందరూ యోగాసానాలు ప్రదర్శించారు అనంతరం విద్యార్థులు పట్టణ పుర వీదులలో ర్యాలీ నిర్వహించియోగా గొప్పదన గుంరించి నినాదాలు చేసారు.అనంతరం పాఠశాలలో



జరిగిన,పాఠశాల కార్యక్రమంలో.చైర్మన్ నిమ్మల.లక్ష్మారెడ్డి పాల్గోనిప్రతి,మనిషి శారీరకంగా, మానసికంగాచక్కటి ధృడంగా తయారవ్వాలంటే యోగా అని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు పతంజలి,జాని, ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.



# ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / మద్దూరు మండలం (ఏలూరి, బాలకృష్ణ,)

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక గాగిల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హరిప్రసాద్ గారు మాట్లాడుతూ,విద్యార్థులు యోగాను తప్పనిసరి పాటించాలని,యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని, ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం కోసం యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు, శారీరక మానసిక వికాసానికి యోగ అనేది అత్యుత్తమైనదని సూచించారు,అనంతరం పాఠశాల లో గల 180 మంది విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాలు సూర్య నమస్కారాలు మరియు ప్రాణాయామాలు చేపించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ప్రత్యేక "హెల్ప్ డెస్క్" కార్యక్రమాన్ని నిర్వహించిన మహేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ కార్యకర్తల అభ్యున్నతికి ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ప్రక్రియగా ఈనెల గాంధీభవన్ లో ప్రత్యేక "హెల్ప్ డెస్క్" కార్యక్రమాన్ని ఏఐసీసీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య ని ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా గాంధీభవన్ కు హాజరవ్వాల్సిందిగా నియమించడం జరిగింది.ఈ ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య ముఖ్య భూమిక నిర్వహించారు.రాష్ట్ర నలుమూలల నుండి గాంధీభవన్‌కు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు,మహిళా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజల నుండి వివిధ రకాల వినతులు, ప్రజా సమస్యలు స్వీకరించారు.వినతుల పరిశీలన అనంతరం, పొదెం వీరయ్య ప్రతి సమస్యను గంభీరతతో పరిగణనలోకి తీసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టే విధంగా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల్లో బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అవసరమైన సహాయాన్ని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ అసలు ధ్యేయమని, ఈ హెల్ప్ డెస్క్ దానికి నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మీనాక్షి నటరాజన్ సూచనలు మేరకు విజయవంతంగా నిర్వహించబడింది.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ విధమైన వ్యవస్థ ద్వారా కేంద్ర స్థాయిలో తమ సమస్యలను సమర్ధవంతంగా తీసుకెళ్లే అవకాశం పొందుతున్నారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమవుతున్న తీరును,సేవా తత్వాన్ని ప్రతిబింబించుతుంది. భవిష్యత్‌లో మరిన్ని జిల్లాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పొదెం వీరయ్య తెలిపారు.

# జిఎస్టి పేరుతో వ్యాపారుల దందా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వ్యాపారులు నకిలీ బిల్లులు ఇస్తున్నా పట్టించుకోని అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో పాఠ్యపుస్తకాల వ్యాపారాలు (బుక్ స్టాల్స్ యజమానులు)తమ ఇష్టానుసారంగా పాఠ్య పుస్తకాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నారని క్షణమే విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.సాయి,ఎ.పార్థసారథీ కోశాధికారి గంగాధరి గణేష్ డిమాండ్ చేశారు. శనివారం పి డి యస్ యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇల్లందు మండల ఎంఈఓ ఉమాశంకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ పేరుతో పాఠ్యపుస్తకాల వ్యాపారాలు దందా కొనసాగిస్తున్నారని ఎమ్మార్పీ ధరలకు కాకుండా వారి ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించుకొని ఎలాంటి నియంత్రణ లేకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని ఉన్నప్పటికీ నిబంధనలు ఖాతారు చేయకుండా విచ్చలవిడిగా దోచుకుంటున్నారని అన్నారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థుల వద్ద నుండి మూడు వేల నుండి 15వేల వరకు డబ్బులను లాగేసుకుంటున్నారని దీనితో పేద వర్గాలకు చెందినవారు వీరి దోపిడీని నియంత్రించే వారే లేరా అంటూ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వారు పాఠ్యపుస్తకాలు విక్రయించిన తర్వాత పెద్ద మొత్తంలో నగదు తీసుకొని వారి షాప్ పేరుతో కాకుండా ఎలాంటి ఆధారాలు లేని నకిలీ బిల్లులను కొనుగోలు చేసిన వారికి ఇస్తున్నారని అన్నారు. అనేకమంది తమ వద్ద డబ్బులు లేక ప్రతిరోజు కుప్పలు కుప్పలుగా బుక్ స్టాల్స్ చుట్టూ తిరిగి ధరలు అధికం కావడంతో పాఠ్యపుస్తకాలు కొనలేక తిరిగి వెళ్ళిపోతున్నారని తెలిపారు.పుస్తకాలపై లాభాల వేటలో ఉన్న వ్యాపారులను నియంత్రించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.







# కబ్జా నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 21 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు అప్పటి ప్రభుత్వం కాట్రపల్లి రెవెన్యూ పరిధిలోలలో సుమారు 3-02 గుంటల భూమిని నిరుపేదల కొరకు 92 మంది కి కేటాయించి ఇండ్లు మంజూరు చేయటం జరిగింది అని కాట్రపల్లి గ్రామ ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు ఈ రోజు డిప్యూటీ తహసీల్దార్ కు కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కాట్రపల్లి గ్రామంలో ఈ ప్రభుత్వ భూమిని అప్పటి నుండి హద్దులు పెట్టక పోవడం తో కాలిగా ఉన్న ఇట్టి భూమిని కొందరు ఆక్రమించుటకు ప్రయత్నించుచున్నారు కావున ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వ భూమిని అక్రమాదారుల నుండి కాపాడాలని గ్రామప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మందపల్లి భాస్కర్ ,ఒంటిరు వణమ్మ , వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ అనిఫా గౌస్, జీడీమట్ల శంకర్, పెరుమాండ్ల చేరాలు, పోలు అశోక్, బొమ్మకంటి శాంతికుమార్ ,సంఘాల మధు ,సంఘాల రమేష్, సంఘాల ఎలీషా, రేణుకుంట్ల అశోక్, సంఘాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీల్లో కేయం ప్రతాప్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ గౌడ్ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నందానగర్, అయోధ్య నగర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా సిపిఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు,ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కేయం. ప్రతాప్ గౌడ్ కే దక్కుతుందన్నారు.ప్రతాప్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు మరిన్ని సహాయ సహకారాలను అందించాలని భగవంతుని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాభక్ష, ముహమ్మద్ సిరాజ్, షేక్ బాబు మియా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మహమ్మద్ పాషా,గరిగే రమేష్ ముదిరాజ్,నక్క ప్రకాష్, బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, మహమ్మద్ రషీద్,మాద రమేష్, బిజిలి శంకర్, తెలంగాణ గౌస్ భాయ్,బాలరాజ్ చారి, పురుషోత్తం చారి,అచ్చిబాబు, శరభయ్య, రామ్ పాల్, సంజీవ్, సురేష్, బుచ్చిరెడ్డి,వెంకటరమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బూడిద రఘురాములు గౌడ్, మల్లం శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి రాజు, ఓం ప్రకాష్, మహమ్మద్ షాకీర్,మొయిన్,దాస్,ఉల్పి వెంకటేష్,జిట్టా రామేశ్వర్ రెడ్డి సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్,సామల రాఘవరెడ్డి, జిట్టా బలవంత రెడ్డి, ఊరడి మల్లికార్జున్, పోతురాజ్ మహేందర్ కుమార్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్,మాలగొని వెంకటేష్ గౌడ్, వహీద్, విజయ్ సింగ్, సలీం,ధనరాజ్, వడ్ల లక్ష్మణ్,పాస్టర్ స్మిత్ బాబు, విజయ్ కుమార్ జోషి రామాంజి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం 22 జూన్ 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం :ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్

ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విద్యార్థులు, సిబ్బంది శంషాబాద్, జూన్ 21 (ప్రజా గొంతుక, ఆర్ ఆర్ గౌడ్,ప్రతినిధి):

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం శంషాబాద్‌లోని ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ నేతృత్వంలో విద్యార్థులు, పీఈటీ ఉపాధ్యాయులు యోగా ఆసనాలు చేస్తూ యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల అసెంబ్లీలో మాట్లాడిన ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యం కూడా లభిస్తుంది. ఇది నేటి అవసరానికి తగ్గ మార్గం మాత్రమే కాదు, మన సనాతన ధర్మంలోని ముఖ్య భాగం. మహర్షి పతంజలి ఇచ్చిన యోగా శాస్త్రం ఆధారంగా యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహార, ధారణ, ధ్యానం, సమాధి వంటి ఎనిమిది దశలుగా ఇది అభివృద్ధి చెందింది. ప్రతి విద్యార్థి రోజూ కనీసం పది నిమిషాలు యోగా చేయాలి" అని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు పిరమిడ్ ఆకృతిలో యోగా ప్రదర్శనలు నిర్వహించగా, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించింది. విద్యార్థుల ప్రతిభను కొనియాడిన ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్, పీఈటీ టీచర్లకు విద్యార్థులను ప్రతిరోజూ యోగాకు ప్రోత్సహించాలంటూ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళా సిబ్బంది, పీఈటీలు, విద్యార్థినులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.

మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి .
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21 :



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారముతో శివంపేట మండలం కొంతాన్ పల్లి, పోతులబోగుడ, బంజారా తాండ, మరియు తౌరియా తాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాధవరెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, శరభయ్య పటేల్, బిక్షపతి, విశ్వనాథం, నర్సింలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అమ్రాబాద్ లో యోగ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యోగాసనం ఆరోగ్యానికి మూలాధారంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ దినసరి జీవితంలో యోగాన్ని భాగంగా చేసుకోవాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా గురువుల నేతృత్వంలో వివిధ ఆసనాలు ప్రదర్శించబడ్డాయి.





## శ్రీ సహకార ఆంజనేయ స్వామినిదర్శించుకున్నహేమలత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామపంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారిని శనివారం రోజున స్థానిక నర్సాపూర్ జడ్జిగారి శ్రీమతి హేమలత స్వామి వారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం, నాగవల్లి దళర్చన మరియు చందన లేపనము చేయించి స్వామి వారి మొక్కలు చెల్లించుకున్నారు.

## తెలంగాణ రూపకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ ఎస్ ఆధ్వర్యంలోఘననివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ సీనియర్ నాయకులు రామిడి కుమార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కార్యచరణలు చేపడుతూ తెలంగాణ మేధావులకు,విద్యావంతులకు ,యువకులకు, సబ్బండ వర్గాలకు ప్రత్యేక తెలంగాణను సాధించుకుంటే తెలంగాణ ప్రజలకు కలిగే మేలు గురించి వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ నా ధ్యేయమంటూ తన చివరి శ్వాస వరకు పాటుపడిన జయశంకర్ సార్ పోరాట పట్టిమను గుర్తు చేసుకుంటూ వారి విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్ పోగుల మల్లయ్య ,రేవెల్లి ఓదెలు,జిలకర మహేష్,అనిల్ రావు, అలుగుల సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కన బోయిన కుమార్ ,జంజుపల్లి శశి,నందిపేట సదానందం, మీనయ్య, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,గాజుల చంద్రకిరణ్ గోన రాజేందర్, దేవి సాయి కృష్ణ, కలీం, దినేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు యోగాసనాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు మన గురుదేవ్ విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు యోగాసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను తెలిపారు. 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు చిత్రలేఖనం. వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం. వి.సుబ్రమణ్యం.జి.శ్రీనివాస్. మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచం లో ఒత్తిళ్లను తట్టుకోవాలన్నా, మారుతున్న ఆహారపు అలవాట్లకు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నా మన దైనందిన జీవితంలో యోగా ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు.వ్యాసరచన , చిత్రలేఖన పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్ అభినందించారు.

## గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన యువకుడు

కవ్వగూడలో కుక్కల బాలు ముదిరాజ్ సేవా కార్యక్రమంవిద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ %-% గ్రామస్థుల ప్రశంసలు పొందిన సేవా భావం
శంషాబాద్, జూన్ 21 (ప్రజా గొంతుక ప్రతినిధి




రాజమోని రవీందర్ గౌడ్):శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో యువకుడు కుక్కల బాలు ముదిరాజ్ శనివారం ఉదయం తన వార్షిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిలులు, పలుకులు వంటి విద్యా సరఫరా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశాడు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల చైర్మన్ సాయిప్రియ, మహిళా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీటీసీ రొడ్డ నాగేశ్, మాజీ వార్డ్ సభ్యులు రొడ్డ సత్తయ్య, మామిళ్ల కృష్ణ, రొడ్డ రాజు, ప్రభాకర్, నవీన్, విద్యార్థులు, బాలు ముదిరాజ్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ,గ్రామంలో చదివే ప్రతి విద్యార్థికి చిన్నవయసులోనే ప్రోత్సాహం అవసరం. మంచి విద్య ద్వారా వారు జీవితంలో ఎదిగి, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి. ఆ ఆశయంతోనే ప్రతి సంవత్సరం నా వంతు సాయంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాను. ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను" అని అన్నారు.ప్రతి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి అందించి, వారి లోనున్న సత్తాను వెలికి తీయాలనే సంకల్పంతో బాలు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు.ఈ యువకుడి సేవా దృక్పథం అందరికి ఆదర్శంగా నిలవాలి. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చే యువత అవసరం. బాలు ముదిరాజ్ తలపెడుతున్న విద్యా పట్ల ఆత్మీయత అభినందనీయం" అని గ్రామ పెద్దలు తెలిపారు.చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవలో ముందుంటూ, గ్రామానికే గౌరవం తీసుకొస్తున్న బాలు ముదిరాజ్ సేవా పయనం యువతకు ప్రేరణగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## యోగ సాధనతో ఒత్తిడికి చెక్: ఆర్. గణేష్ గుప్త

శంషాబాద్ జెడ్పీ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా
శంషాబాద్, జూన్ 21 (ప్రజా గొంతుక ప్రతినిధి)



:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆర్. గణేష్ గుప్త, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి. వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కె. మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఆర్. గణేష్ గుప్త మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో యోగా అత్యవసరం. ప్రతిరోజూ కనీసం అరగంట యోగా చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు. యువత, మహిళలు, వృద్ధులు అందరూ యోగాను జీవనశైలిగా అలవర్చుకోవాలి" అన్నారు.డి. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ యోగ సాధన ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంపొందిస్తుంది. విద్యార్థులు,ఉద్యోగులు, గృహిణులు అందరూ యోగ దిశగా ముందడుగు వేయాలి" అని సూచించారు.కె. మహేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు హృదయ సంబంధిత వ్యాధులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలకు యోగా సమర్థ పరిష్కారం. ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను గుర్తు పెట్టుకోవాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ యోగా శిక్షకుల మార్గదర్శనంలో విద్యార్థులు, యువకులు, మహిళలు పలు ఆసనాలు ప్రదర్శించారు. ప్రాణాయామం, ధ్యానం, శ్వాస నియంత్రణ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆరోగ్యపూరిత సమాజ నిర్మాణానికి ఇది కీలక అడుగుగా నిర్వాహకులు అభివర్ణించారు.

## యోగసనాలు చేసిన ఉపాధి హామీ కూలీలు.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,గంగాయి పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల వద్ద శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు సంజీవ్ ఉపాధి హామీ కూలీలకు యోగ పై అవగాహన కల్పించారు.ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల కలిగే లాభాలను ఉపాధి హామీ కూలీలకు వివరించి యోగాసనాలు వేయించడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పప్పు దినుసులతో అద్భుత యోగాచిత్రంరామరాజు స్వంతం

ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్




యోగా అనేది ఒక సాధనమని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని 5రకాల పప్పు దినుసులు కందిపప్పు, ఎర్రపప్పు, శనిగెపప్పు, మినుపప్పు, పెసరుపప్పు ఉపయోగించి 7 అడుగుల యోగా చేస్తున్న భారీ చిత్రాన్ని 3రోజులు శ్రమించి అద్భుతంగా చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి సందేశాన్నిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నిత్యం యోగా చేయడం వలన శరీరానికి, మనస్సుకు మానసిక ప్రశాంతత చేకూరుతుందని శారీరక ఆరోగ్యం కోసం ప్రపంచం మొత్తం యోగాను తమ జీవన విధానంలో చేసుకుంటున్నారు. చక్కని ఆరోగ్యం కోసం నిర్వహించే అతిపెద్ద ప్రజా ఉద్యమంలో యోగాడే ఒకటన్నారు.



# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ను కలసిన టియుజేఏసీ నాయకులు

హైదరాబాద్ జూన్ 21 గాంధీభవన్ ప్రజా గొంతుక డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం గాంధీభవంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపుల రామ్ రెడ్డి కోశాధికారి చంద్రన్న ప్రసాద్ సీనియర్ ఉద్యమకారుడు తుల్జా రెడ్డి సూదమల్ల అంజలి.తదితరులు కలిసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన వారిని గుర్తించి సమరయోధులుగా ప్రకటించాలని 25 వేల పెన్షన్ తో పాటు 250 గజాల ఇంటి స్థలం తోపాటు మిగతా రాయితీలు కల్పించి ఝూర?ఒడ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో వెంటనే ప్రక్రియ మొదలు పెట్టాలని వారి డిమాండ్ చేశారు



# అంతర్జాతీయయోగదినోత్సవంలో ఎంపీ తో భరత్ సింహారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర చౌరస్తా వెస్ట్ సైడ్ వద్ద అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని రవీందర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమం లో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

# శివంపేటలో ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 21:





మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, పిడి చంద్రమౌళి, ఉపాధ్యాయుడు చక్రు, కరాటే మాస్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించి, యోగా చేయడం వల్ల కలిగే లాభాలను తెలిపి, యోగాసనాలను విద్యార్థిని విద్యార్థులతో వేయించడం జరిగింది.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం.

అని తెలిపిన మండల ఎంఈఓ బుచ్చానాయక్.



అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని మెదక్ జిల్లా శివంపేట మండలం, చిన్న గొట్టిముకులలో శనివారం రోజున ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలు, ప్రాణాయామం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు , నారాయణ గౌడ్ సత్యనారాయణ, ఇందుమతి, పాల్గొన్నారు. యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అనేక రకాలైన రుగ్మతులను దూరం చేయొచ్చు మానసిక ఆందోళన నుంచి యోగ ద్వారా ఉపశమానం పొందవచ్చు. అనే అంశాలపై విద్యార్థులకు బోధించడం జరిగింది. విద్యార్థులు నిజ జీవితంలో ప్రతిరోజు మెడిటేషన్, యోగ, ప్రాణాయామం అలవాటు చేసుకోవలసిందిగా తెలపడం జరిగింది.



# ఇందిరమ్మ రాజ్యం ప్రతి పెదకుటుంబంఇంట సౌభాగ్యం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంఖుదభక్ష్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్దదారులను మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే.కోమటి రెడ్డి రాజాగోపాల్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంతోనే పేదవారి ఇంటి కల నెరవేరుతుందిఅని ఇందిరమ్మ ఇల్లు లద్దదారులుశంకుస్థాపన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రసన్న బాబు
కాంగ్రెస్పార్టీనాయకులు.ఊరిపక్కజంగయ్య.పందులపాండుగౌడ్.పోతరాజుఆంజనేయులు.ఎండిజావిద్. జటావాత్.హనుమంతు.అంబోతు కృష్ణ దూసరిపాండు అంబోతు రమేశ్ .శేకర్ రాఘవచారి.మహేశ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలోయోగాదినోత్సవం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:



మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:21అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నసీమునిసాబేగం, ఉపాధ్యాయురాలు శారదా దేవి లు మాట్లాడుతూనిత్యం యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు జ్ఞాపక శక్తి,ఏకాగ్రతపెరుగుతుందన్నారు.యోగ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకం పై అవగాహన కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 21




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం గురుకుల పాఠశాల హాలియా నందు బాలల యొక్క చట్టాలపై మరియు సమస్యలపై బాల్యవివాహాలపై మరియు పాక్సో చట్టం, పర్సనల్ హైజినిక్ ,న్యూట్రిషన్, బాలల హక్కులు , హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి పిల్లలచే బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇందులో భాగంగా బాలల పరిరక్షణ విభాగం నుండి యన్ మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి సరిత, హై స్కూల్ టీచర్ శైలజ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,వి.భవాని, హెల్త్ డిపార్ట్మెంట్ పి హెచ్ ఎన్ లూర్దుమేరీ , కళావతి స్వాతి, అంగన్వాడీ టీచర్స్, నర్మదా ఆశా వర్కర్స్ గురుకుల పాఠశాల స్టాఫ్, మరియు బాలికలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెళ్లిరోజు వేడుకలు

ప్రజాగొంతుక /వరంగల్ తూర్పు/ 21/జూన్



రాజ్యసభ సభ్యులు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వివాహ వార్షికోత్సవం సందర్భంగా రవిచంద్ర యూత్ వింగ్ ఆధ్వర్యంలో ప్రముఖ దేవస్థానమైన శ్రీ ఓరుగల్లు భద్రకాళి దేవాలయంలో వేద పండితులు నాగరాజ్ శర్మ,అరవింద్ శర్మ ఆధ్వర్యంలో రవిచంద్ర విజయలక్ష్మి గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం దేవాలయ ప్రాంగణంలో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్,యూత్ వింగ్ సభ్యులు సిరిమల్ల కిరణ్, ఏరుకొండ వినయ్. నాగపురి రమేష్ గౌడ్. నానావరపు సందీప్, వడ్లకొండ శ్రీకర్ గౌడ్. మహేష్. శివాజీ. శ్రవణ్. ఆరెల్లి సుభాష్. చింటూ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం

ప్రజాగొంతుక/ కేసముద్రం/ జూన్/ 21

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ స్వయంగా ఆసనాలు వేస్తూ విద్యార్థులతో వేయించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం పెరుగుతుందని, ప్రతి విద్యార్థి యోగా చేయడంతో పాటు తమ తల్లిదండ్రులతో కూడా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి శంకుస్థాపన.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21:



మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం రోజున భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను అందజేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రజిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21:



మెదక్ జిల్లా. శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి కి కాలు శాస్త్ర చికిత్స హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ లో జరిగిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సికింద్రాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా...

– విద్యార్థులకు పలకలు పంపిణీ చేసిన బిజెపి యువనేత యువరాజు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 21 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని మన్నాపురం గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ప్రాథమికోన్నత పాఠశాల లో ఘనంగా జరుపుతూ మరియు సరస్వతి పూజా కార్యక్రమం మరియు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో బిజెపి యువజన నేత యువరాజు 50 పలకలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. మాజీ విద్యా కమిటీ చైర్మన్ శ్రీ దుబ్బన్న సరస్వతి ఫోటోను పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీసరస్వతమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. మురలీధర్ డాక్టర్ స్రవంతి ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,పిల్లల తల్లిదండ్రులు, యువజన సంఘా లు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రైతు భరోసా నిధులకు డిమాండ్ చేస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ ధర్నా,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జూన్ 21,





పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి నేతృత్వం మరియు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "రైతు భరోసా" నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మహా ధర్నా నిర్వహించబడింది. ఈ నిరసన ధర్నాకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు , జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మి రెడ్డి, మాణిక్ రావు, డి.సి.ఏం.ఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్ మరియు మఠం బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, జిన్నారం, పటాన్‌చెరు, అమీన్పూర్ మండలాల్లో కలిపి సుమారు 42,302 ఎకరాల భూమికి రైతులు ఆధారపడుతున్నారు. అయితే ఇప్పటివరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి సంక్షోభ సమయంలో కూడా రైతులకు నిధులు నిలిపివేయకుండా అందించిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు కాకుండా ఉండటం, రైతులపై తీవ్ర అన్యాయం జరగడం, ఇది కోతల ప్రభుత్వం అనే వాస్తవాన్ని నలుదిశలా చాటుతోందని వారు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. రైతులకు తక్షణమే న్యాయం జరగాలని వారు కోరారు. అనంతరం ఏం.ఆర్.ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,గుమ్మడిదల మండలం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్,,జిన్నారం మండలం అధ్యక్షుడు రాజేష్,గుమ్మడిదల మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్,తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్,నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ నాయకులుకు కాంగ్రెస్‌పార్టీనివిమర్శించేహక్కులేదు

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊషగోని శంకర్ గౌడ్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఇలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పథకాలు ప్రజలల్లోకి తీసుకువెళ్లాలి

–సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 14 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మాజీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అడుపమహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలొల్లికి తీసుకువెళ్లాలని ప్రతిపక్ష పార్టీలు బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుంది అని అనడం సిగ్గుచేటు అన్నారు రెండు సంవత్సరాల పాలనలో పనులు ఎలక్షన్ కోడ్ సంబంధించిన ఆరు నెలలు గడిచింది ఎంపీ ఎమ్మెల్సీ గడిచిన తర్వాత ఇంకెన్ని నెలలు ఉంటదని అర్థం చేసుకున్న విషయం వారికి తెలియాలి కానీ ఆరు గ్యారంటీలో భాగంగా ప్రతి ఒక్క పథకం చేసుకుంటూనే వెళ్తున్నాం ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నాయి గత పది సంవత్సరం లో బిఆర్ఎస్ ప్రభుత్వం లో హామీలు అప్పులు తప్ప ఏం చేసేది ఏమి లెదు ఎన్ని మాటలు చెప్పిన ప్రజలు నమ్మబోరని రాబోయే గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతాదని మహేష్ అన్నారు.





## యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

యోగాతో మానసిక,శారీరక ఆరోగ్యం లభిస్తుందని వరంగల్ లోని పాలిటెక్నిక్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అన్నారు. అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్.ఎం.యశస్విని ఆధ్వర్యంలో శనివారం బాలికల పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో విద్యార్థులకు యోగాసనాలను చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రాంప్రసాద్ మాట్లాడుతూ జీవితం లో యోగాను భాగం చేసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందని అతను అన్నారు. వివిధ యోగాసనాలతో కలిగే ఉపయోగాలను యోగా సాధకులకు వైద్యాధికారి డాక్టర్.ఎం. యశస్విని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల దశరథం విద్యార్థులకు పెన్నులు గిఫ్టుగా ఇవ్వడం జరిగింది. ఇట్టి ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ సరళ కుమారి,ఫార్మసీ లెక్చరర్ శోభారాణి ,స్టూడెంట్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు,లైబ్రేరియన్ డి.సురేందర్,యూ.ఎఫ్.డబ్ల్.సి. ఎం.జీ. ఎం. హాస్పిటల్ సూపర్వైజర్ నర్మద,ఏ.ఎన్.ఎం. లక్ష్మి భాయ్,ఆశ కార్యకర్తలు రాణి,కవిత,మరియా,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

సింగరేణి ఉద్యోగుల ఆరోగ్యం, ఉత్పాదకత లక్ష్యం ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21/ అంతర్జాతీయ



యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలో సామూహిక యోగా ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. భారత ప్రభుత్వం, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల్లో యోగా కార్యక్రమాలు చేపట్టగా, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) మార్గదర్శనంలో కొత్తగూడెం ఏరియాలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జిఎం) ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రగతి వనం, రుద్రంపూర్ నందు భారీ యోగా ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా ఈ యోగా శిక్షణా శిబిరాలను రూపొందించినట్లు తెలిపారు. యోగా శారీరక–మానసిక ప్రశాంతతకు, దృఢత్వాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని జిఎం స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు కొత్తగూడెం ఏరియాలోని ప్రగతివనం, రుద్రంపూర్ నందు నిర్వహించిన యోగా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు, యూనియన్ మిత్రులు, పరిసర ప్రాంతాల ప్రజలు హాజరు కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగులందరూ ఇదే స్ఫూర్తితో యోగా ప్రాముఖ్యత తెలుసుకొని వారి దైనందిన కార్యక్రమాలలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకుంటూ రక్షణతో ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు, ఏఐటియుసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, ఎస్ఓ టు జిఎం జివి. కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాను, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర రావు, వివిధ విభాగాల అధిపతులు హరి నారాయణ, టి. సత్యనారాయణ, బి. మాధవ్, మదన్మోహన్, అనంతరామయ్య, కే. శేషశ్రీ, యు అభిలాష్, అచ్యుతరామయ్య, డివైపిఎం హరీష్ గోవర్ధన, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, ఉమామహేశ్వరి, సేవా కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సేవా సెక్రెటరీ వై. అనిత, ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, సేవా సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండేటి ఐలయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆర్ఎంపి పి.ఎం.పి విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అళ్ళ శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల పోరం కన్వీనర్ సురేష్ గౌడ్ పలకల నరసింహారెడ్డి పలకల కరుణాకర్ రెడ్డి, అలుగువెల్లి రవీందర్ రెడ్డి,నూతి శంకర్, నూతి రమేష్,పల్లపు కొమురయ్య, జి రాహుల్, జంగా అజయ్,రాజయ్య ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025

# 46వ డివిజన్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



గ్రేటర్ వరంగల్ మడికొండ 46వ డివిజన్లోని ఎస్సీ కాలనీ కమిటీ హాల్ ఉచిత నేత్ర వైద్య శిబిరం 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ఆధ్వర్యంలో మడికొండ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,కంటి అద్దాలు ఇవ్వబడుచున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్,46వ డివిజన్ అధ్యక్షుడువస్కుల నాగరాజు,జాంబవ సంగం అధ్యక్షుడు ఆరూరి వెంకటేశ్వర్లు,మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్,64వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి,పీఏసీ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్,44వ డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి,గ్రామ అధ్యక్షుడు దువ్వ విజయ్,కొత్త కృష్ణారెడ్డి,వస్కుల సంజీవ,లక్ష్మణ్,శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అచ్చంపేటలో యోగా కార్యక్రమం ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అంజనీమాత సేవాసమితి, యోగ మిత్రుల ఆధ్వర్యంలో అచ్చంపేటలోని శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగాభ్యాసకులు ధ్యానం చేయడంతో పాటు పలు యోగాసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా యోగా ద్వారా శరీరానికి, మనస్సుకు కలిగే లాభాలను గురించి వివరించారు. ప్రతిరోజూ యోగాను ఆచరించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని, యోగా నిత్య సాధనగా అలవాటుపర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతబాయి, ఆర్.ఎస్.ఎస్ నాయకులు కర్రెమ్ నారాయణ, రామస్వామి, ఓబులశెట్టి హరికృష్ణ, శ్రీనివాసులు, కొండూరు గోపి, మంత్రాల వేణు, పోల సాయిరాం, ఓబులశెట్టి హేమలత, సంగీతాబాయి, మంగమ్మ, శకుంతల, కృష్ణవేణి, సీత, చంద్రకళ, దుర్గాబాయి, గంగాబాయి, కవిత, మాధవి, నీల శ్రీనివాసులు, జయరాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయంగా అందించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యుత్ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వర్షాకాలంలో విద్యుత్ సరఫరా అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్ అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. లైన్ మేన్ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల పై నుంచి వెళ్ళే హై టెన్షన్ వైర్ల తరలింపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఈ ఎన్.పి.డి.సి.ఎల్ మాధవ రావు, డీఈ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగిఉండాలి

వికారాబాద్ జిల్లా కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)







పరిగి నియోజకవర్గ. చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్టు, డిఎల్ఎస్ఎ సెక్రటరీ వెంకటేశ్వర్లు అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరిగి పట్టణంలో ఎంపిడిఓ హాలులో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సు కారక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చైల్డ్ లేబర్ చట్టం గురించి మాట్లాడుతూ,పసి పిల్లలను చదివించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు చదువుకోవాలని ఆయన సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లైతే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని చట్టం చెబుతుందని అందుకు అనుగుణంగానే నడుచుకోవాలని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలకు వరకట్న వేధింపుల చట్టం ఉందని ఆ చట్టం గురించి మహిళలు తెలుసుకోవాలన్నారు. అదే విధంగా సీనియర్ సిటిజన్ యాక్ట్ కూడా ఉందని తల్లిదండ్రుల ఆస్తులను తీసుకుని వదిలేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ పని చేస్తుందని అలాంటి సమయంలో ఆర్డీవో ద్వారా విచారణ జరిపించి తల్లిదండ్రుల సంక్షేమం చూసుకోవడానికి ఈ చట్టం పనిచేస్తుందన్నారు,ఉపాధిహామీ చట్టం ద్వారా గ్రామాల్లో కార్మికులకు ఉపాధి కల్పించడానికి తీసుకురావడం జరిగిందని ఈ చట్టాలు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ చట్టం ఉందని ఆ చట్టం గురించి కూడా తెలుసుకోవాలన్నారు . లేబర్ కార్డ్ పొందిన ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అలాగే కార్మికుడి కూతురు పెళ్లి లకు, డెలివరీలకు ప్రోత్సాహం కింద నగదు లభిస్తుందన్నారు. ఇతర చట్టాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను ఆయన అభినందించారు. అనంతరం లేబర్ కార్డు ద్వారా లేబర్ ట్రైనింగ్ పొందిన కార్మికులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, శ్రీనివాస్, అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్, వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు వెంకటేష్, రాములు, శ్రీనివాస్, అంకిత సంస్థ ప్రతినిధులు అనంత్, ప్రశాంత్, సాయితేజ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐనోల్ పాఠశాలలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులలో యోగా, ధ్యానం పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు “యోగా” అనే పదాన్ని శరీర కూర్చునే ఆకృతిగా ఏర్పరచి యోగా ప్రాముఖ్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రాములు, బలరాం, నాను, కాట్రావత్ తుకారాం నాయక్, శంకరయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి .

టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం



మర్రిగూడ మండలంలోని భీమనపల్లి గ్రామం నుండి తానేదార్ పల్లి గ్రామం వరకు ఉన్న తారు రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని టిడిపి మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం రోజు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు కంకర తెలి ప్రయాణికులకు ప్రమాదం గా మారిందని, వాహనాలకు, పాదాచారులకు, రాకపోకలకు, ఇబ్బందిగా ఉందని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,అధికారులు స్పందించి ప్రభుత్వానికి బిటి రోడ్డుగా మార్చడానికి ప్రతి పాదనలు పంపాలని ఆయన అన్నారు.



## జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభం..

అదనపు డిఆర్డిఓ రవీందర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభించినట్లు అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు. శనివారం అదనపు డిఆర్డిఓ రవీందర్ జిల్లా ఆస్పత్రిలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు. అనంతరం రోగులకు అదనపు డి ఆర్ డి ఓ అల్పాహారం, లంచ్ అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు త్వరగా మంజూరు చేయాలి

రుద్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గట్టు మొగలయ్య
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలో రుద్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సమావేశంలో అధ్యక్షులు గట్టు మొగలయ్య మాట్లాడుతూ పేద ప్రజలు, అర్హులై ఉండి రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, మీసేవ సెంటర్లు, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రజలకు, ప్రభుత్వ అధికారులు స్పందించి అర్హులైన వారికి త్వరగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రేషన్ షాపులలో సరిపడా బియ్యం సరఫరా లేకపోవడంతో ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తాహసిల్దార్ చూడాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిలివేరు వెంకటేష్,జెట్ట కృష్ణ ,గంగాపురం నరసింహ, నక్క శివకుమార్, బొల్లమోని నరసింహ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సహకార ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జడ్జి హేమలత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 21:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామపంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారిని శనివారం రోజున స్థానిక నర్సాపూర్ జడ్జి శ్రీమతి హేమలత స్వామి వారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం, నాగవల్లి దళర్చన మరియు చందన లేపనము చేయించి స్వామి వారి మొక్కలు చెల్లించుకున్నారు.

## అసంఘటిత కార్మికులు పరిహారం కొరకు దరఖాస్తు గడువు పొడగింపు...

సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమ లత
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జూన్ 30 వరకు అసంఘటిత కార్మికులు పరిహారం కొరకు దరఖాస్తు గడువు పొడగించడం జరిగిందని సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమ లత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసంఘటిత రంగాలలో పనిచేస్తూ ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయిన, శాశ్వతంగా అంగవైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ పరిహారం అందిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 26-8-2021 నుంచి 31-3-2022 మధ్య ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయిన లేక శాశ్వతంగా వైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికుల నామినేలకు / కార్మికులకు పరిహారం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మరణించిన కార్మికుల నామినేలకు రెండు లక్షల రూపాయలు, శాశ్వత అంగవైకల్యం పొందిన కార్మికులకు లక్ష రూపాయలు పరిహారం అందిస్తుందని, పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు తమ దరఖాస్తులతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు ఈ శ్రమ్ కార్డు, ఎఫ్.ఐ.ఆర్, పంచనామా, పోస్ట్ మార్టం రిపోర్ట్, నామినే బ్యాంక్ అకౌంట్ ఖాతా వివరాలు జత చేసి సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో జూన్ 30 సాయంత్రం ఐదు గంటల లోగా అందించాలని సహాయ కార్మిక అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవ ఆనందకర జీవితానికి యోగా ముఖ్యమైనది మంచిర్యాల డిసిపి భాస్కర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల శనివారం డీసీపీ ఏ భాస్కర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం, యోగా ద్వారా మానసిక పరిపూర్ణత, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, మానవ జీవితంలో ప్రతిరోజు యోగా, వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరమని, ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో యోగా ను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారని, ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు.యోగాకు ఎలాంటి వివక్షత ఉండదని, ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో, జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని, అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడుకోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారుప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పిల్లలు, ఆయుష్ కార్యక్రమం ఇన్చార్జులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం యోగాలో శిక్షణ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, వైద్యాధికారులు డా. పద్మజ, డా. నీరజ, ఆయుష్ వైద్యులు రవికుమార్, డా. ప్రసాద్, డా. అనిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్





అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, పెగడపల్లి లోని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా యోగా నిపుణులు విద్యార్థులకు యాసనాలు, ప్రాణాయామం, ధ్యానం (మెడిటేషన్) వంటి యోగా అభ్యాసాలను ప్రాక్టికల్‌గా చూపిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యోగా ద్వారా శారీరక శక్తి, సమతౌల్యం, ఒత్తిడి తగ్గుదల, చదువులో ఏకాగ్రత పెరుగుదల వంటి అనేక ప్రయోజనాలు పొందవచ్చని వారు వివరించారు.సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతు "యోగా అభ్యాసం విద్యార్థుల శారీరక, మానసిక సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని తెలిపారు. ధ్యానంపై ప్రత్యేక సెషన్ ద్వారా భావోద్వేగాల నియంత్రణ, మానసిక ప్రశాంతత పెంపు వంటి అంశాల్లో విద్యార్థులకు ఉపయుక్తమైన మార్గదర్శనం అందించబడిందన్నారు. విద్యార్థి ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం తమలో తెలివితేటలు, నిబద్ధతను పెంపొందించిందని పేర్కొన్నారు. "యోగా ఆరోగ్య పరిరక్షణ మాత్రమే కాకుండా, మానసిక శాంతి మరియు ఆత్మవిశ్వాసం పెంపుకు దోహదపడుతుంది" అని నిపుణులు అభిప్రాయపడ్డారు.సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థుల భౌతిక, మానసిక అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబించేలా ఈ యోగా దినోత్సవం ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మానవాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఈ టి నరేష్, నిహారిక, మమత, లత , శ్రీలక్షిత,జెస్సీ ,మోహన్, మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## విడతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 21 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలమేరకు మండలంలోని మైలారం,హుస్సేన్ పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ లు నిర్మిస్తామని పేదోడిని మోసం చేసిందని విమర్శించారు గతంలో కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మళ్లీ పేదవారికోసం ఇళ్లు నిర్మిస్తున్నామని అన్నారు. అలాగే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సంబధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఇసుక టోకెన్లు తీసుకుని వినియోగించుకోవాలని సూచించారు. విడతల వారిగా అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మసికే కుమార్, లడే రాజ్ కుమార్,గుండేకారి రాజేందర్, రాజు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా విశిష్టతపై పాట విడుదల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా ప్రాముఖ్యతను వివరించే ప్రత్యేక గీతాన్ని ప్రముఖ కవి మండికారి బాలాజీ రచించగా, ప్రసిద్ధ గాయకుడు ఆవంచ శేఖర్ స్వరపరిచారు. ఈ గీతాన్ని విజయవాడలోని కనకదుర్గమ్మ దేవాలయం ప్రాంగణంలో ఆలిండియా కటిక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి డబ్బకార్ శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత కటిక్ సంఘం ఉపాధ్యక్షులు శివరాం బాబా, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబ్బకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ "నేటి కాలంలో యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలి. ఇది ఆరోగ్యాన్ని కాపాడే మార్గంగా నిలుస్తుంది. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది" అని అన్నారు.పాట రచయిత మండికారి బాలాజీ, గాయకుడు ఆవంచ శేఖర్‌లను శ్రీనివాస్ అభినందించారు. "ఈ ఇద్దరూ ఇప్పటికే అనేక సామాజిక అంశాలపై ప్రముఖులకు రూపొందించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం విద్యార్థులు చిన్నప్పటి నుంచి యోగా సాధన చేస్తే భవిష్యత్తులో మంచి లాభాలు
గండీడ్ జూన్ 21 మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం





ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో యోగ తప్పకుండా చేయాలి. ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితిని తక్షణమే మెరుగుపరుస్తుంది. ఇది మీ శరీరానికి రిఫ్రెష్ ఇస్తుంది రోజు యోగ చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది దీని కారణంగా శరీరం శాంతించడంతో రక్తపోటులో గణనీయమైన తగ్గింపు ఉంటుంది యోగా అనేది సున్నితమైన వ్యాయమం శ్వాస నియంత్రణ మరియు ధ్యానాన్ని కలిగి ఉన్న పురాతన అభ్యాసం సాధారణ యోగ అభ్యాసం యొక్క ఆరోగ్య ప్రయోజనాలు రక్తపోటును తగ్గించడం మెరుగైన బంగిమ మరియు ప్రసరణ మరియు శ్రేయస్సు యొక్క భావాన్ని కలిగి ఉండవచ్చు అందరూ ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం యోగ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఎందరో పెద్దలు చెబుతున్నారు అందుకే ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన ప్రపంచ దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవం గా పాటించాలని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందిసంపూర్ణ ఆరోగ్యానికి డాక్టర్ సూచించే ప్రథమ ఔషధం యోగ, దీని సాధన తో ఆరోగ్యం సంపూర్ణ సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతుంది ఎవరితో సాధారణ వ్యక్తి అసాధారణ వ్యక్తిగా రూపుదిద్దుకుంటాడు ఇతర వ్యాయామంతో లేని గొప్ప ప్రయోజనాలు యోగాతో ఉంటాయి సాధారణ శారీరక వ్యాయామం కన్నా ఎక్కువగా ప్రయోజనాలు ఉండడం వల్లనే ప్రపంచం కూడా యోగ పట్ల ఆకర్షితం అవుతుంది మనందరిలో ఫిజికల్ మరియు సైకాలజికల్ ట్రమ రెండు ఉంటాయి ప్రస్తుతం జీవనంలో శ్వాస తీసుకోవడం వదలడం కూడా సరిగా చేయడం లేదు దీర్ఘ శాస తీసుకోవడం అంతేగాని వదలడం వంటి యోగా చేయడం వల్ల లభిస్తుంది యోగలో ప్రతి ఆసనం ఉంటుంది కొన్ని రోజులు క్రమం తప్పకుండా సాధన చేస్తుంటే తినే ఆహారం నిద్ర సమయంలో మార్పు వస్తుంది. యోగ మొదలుపెట్టేటప్పుడు ముందుగా శ్వాస యోగ నుంచి ప్రారంభించాలి అని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్, కె.వెంకటయ్య, కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ యోగ డే

మార్నింగ్ వాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వలిగొండ రోడ్లో చౌటుప్పల్ మార్నింగ్ వాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ యోగ డే ఘనంగా నిర్వహించారు.అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి యోగ ఆసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బర్త్ డే శ్రీశైలం అసోసియేషన్ అధ్యక్షులు వెల్తురు జంగయ్య ఉపాధ్యక్షులు వెంకటేశం సభ్యులు బండి వెంకటరెడ్డి రాజు కాసర్ల సత్య వర్ధన్ రెడ్డి కళ్యాణ్ నాగరాజు ఉష్కావుల శ్రీశైలం మొగుదాల రాకేష్ సాయికుమార్ మనీ జక్కర్తి శేఖర్ మురళి చైతన్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025




## శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 21)సూర్యాపేట:

మలి దశ ఉద్యమానికి ఊపిరి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అహర్నిశలు శ్రమించిన గొప్ప మేధావి, దురంధరుడు, రాజనీతిజ్ఞుడని, ఉద్యమానికి దిక్సూచిగా ఉద్యమ పోరాలు, సందేశాలను అందిస్తూ బాసటగా మరణించేవరకు ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించేవాడని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ దిర్శనపు అనిల్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు, గంజికుంట్ల గోపీనాథ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య, ఆవుల అంజయ్య, రేగట్టే మల్లారు, మండల్ రెడ్డి మల్లారెడ్డి, బెజవాడ నాగేశ్వరరావు, వెంకట్, కళాశాల సిబ్బంది కోడి లింగయ్య, నాగరాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్ 4వ డివిజన్లో రోడ్డు ప్రారంభించిన కొలను

ప్రజా గొంతుక నిజాంపేట్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ మంజీరా వాటర్ ట్యాంక్ రోడ్ పరిధిలో సీసీ రోడ్ పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా సమస్యపై స్పందించి మున్సిపల్ స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 20,00,000 రూ మంజూరు చేయించి శనివారం రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు ఆయనకు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్. ఎమ్. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మద్ది నారాయణరెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, సుబ్బు, యుగేంధర్ రెడ్డి, వెంకట్ రావు యాదవ్, శివ కుమార్, మహమూద్, నారాయణ రెడ్డి, చంద్ర, చంద్ర శేఖర్, రమేష్, రామారావు , ఆది, రాజేష్, జగదీష్, నెహ్రూ, పవన్, శ్రీనివాస్, మధు, గోపాల్, రాఘవేంద్ర, గవాస్కర్, మోహన్, రమారవు, శివ మహేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విజయ్ కుమార్, సందీప్ రెడ్డి, గూడూరు మురలీకృష్ణ, దాసరి మహేష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సయ్యద్ రఫత్,చిరంజీవి, వీరబాబు గౌడ్, రవీందర్ రెడ్డి, వాసు వరగాని, వికాంత్, రమేష్, బలవంత రెడ్డి, (అద్దు), మల్లికార్జున్, రామచంద్రనాయక్, తులసి దాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగాదినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ పైలాన్ పార్క్ దగ్గర యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో యోగా మాస్టర్ గంగిరెడ్డి శ్రీధర్ రెడ్డి యోగ చేయించడం జరిగింది.నిత్యం యోగా చేయడం వలన మన ఆరోగ్యం బాగుండి మేధస్సు పెరుగుతుంది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దూడల భిక్షంగౌడ్,రామనగోని శంకరయ్య,కడారి కల్పన క్రైరం కొండ అశోక్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,రిక్కల సుధాకర్ రెడ్డి, ఉబ్బు భిక్షపతి,పోలోజు శ్రీధర్, దిండు భాస్కర్ బాబు,వనం ధనంజయ,కడారి ఐలయ్య, యాస అశోక్ రెడ్డి,కంచర్ల వెంకట్ రెడ్డి,వంగాల రమాకాంత్,గుండెబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ లో భారతదేశంలోనే అతిపెద్ద "అంతర్జాతీయ వైద్య విజ్ఞాన సదస్సు" ...

ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) :



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ-కృత్రిమ మేధ) ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మక మార్పు తెస్తోంది, ఇది రోగ నిర్ధారణ, చికిత్స రోగుల సంరక్షణలో అనేక విధాలుగా సహాయపడుతుంది. కృత్రిమ మేధ ఏఐ-ఆధారిత సాంకేతికతలు రోగి వైద్య నివేదికలను విశ్లేషించడంలో, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో మందులను అభివృద్ధి చేయడంలో వైద్యులకు ఎంతగానో సహాయపడుతున్నాయి. "విప్లవాత్మక ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) భాగస్వామ్యం" అనే అంశంపై దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమావేశాన్ని మాదాపూర్ డివిజన్ పరిధిలోని యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి, డి. శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్యే గంధ్ర సత్యనారాయణ రావు, యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు ఎండి చైర్మన్ గోరుకంటి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, మాట్లాడుతూ.. సాంకేతికతతో కూడిన రోగి సంరక్షణ, భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థను నిర్మించుకోవడానికి ఇలాంటి వేదికలు ఎంతో కీలకం అని మంత్రి వ్యాఖ్యానించారు. ఇలాంటి వేదికల వల్ల ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ-కృత్రిమ మేధ) యొక్క ప్రాముఖ్యతపై అవగాహనను పెంచుతుంది మరియు కృత్రిమ మేధ సాంకేతికతలను సమర్థవంతంగా స్వీకరించడంలో ఆరోగ్య సంరక్షణ సంస్థలకు మద్దతిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండటానికి కట్టుబడి ఉంటుందని, ప్రజారోగ్యం మరియు పౌర సేవల్లో కృత్రిమ మేధస్సు ఏఐ యొక్క పరివర్తన పాత్రను ఆయన వివరించారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, వ్యవస్థాపకులు ఎండి చైర్మన్ గోరుకంటి రవీందర్ రావు మాట్లాడుతూ... ఆరోగ్య సంరక్షణలో సంక్లిష్టమైన వైద్య–ఆరోగ్య సంరక్షణ డేటాను విశ్లేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి కృత్రిమ మేధ (ఏఐ) ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో, ఇది వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించడానికి, సరైన చికిత్స చేయడానికి మరియు వ్యాధుల నివారణకు వేగవంతమైన మార్గాలను అందించడంలో మానవ నిపుణులతో సమానంగా లేదా అంతకంటే మెరుగ్గా పనిచేయగలదని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అనేది వైద్య వ్యవస్థలో వైద్యులను భర్తీ చేయడానికి రూపొందించబడింది కాదని, వారి సామర్థ్యాలను పెంపొందించడానికి, మరింత మెరుగుపరచడానికి రూపొందించిందని అన్నారు. అయితే, ఆరోగ్య సంరక్షణలో ఏఐ ని ఉపయోగించడంలో కొన్ని నైతిక మరియు సామాజిక సమస్యలు కూడా ఉన్నయన్నారు. డేటా గోప్యత, పారదర్శకత మరియు ఏఐ వ్యవస్థల ద్వారా వివక్ష వంటి అంశాలపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. కృత్రిమ మేధస్సు ఏఐ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, దాని అభివృద్ధి మరియు ఉపయోగంపై ఎంతో బాధ్యతాయుతంగా ఉండాలని రవీందర్ రావు తెలిపారు.యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ, క్లినికల్ డైరెక్టర్ ఎండి రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. చినబాబు సుంకవల్లి మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మకమైన చారిత్రక మార్పు. క్లినికల్ ప్రాక్టీస్ లో కూడా కృత్రిమ మేధస్సు అద్భుతాల్ని సృష్టిస్తుంది. ఏఐ అల్గోరిథంలు రోగి వైద్య నివేదికలు (ఎక్స్-కిరణాలు, సీటీ స్కాన్లు) విశ్లేషించడంలో మరియు వ్యాధులను, ముఖ్యంగా క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించడంలో మానవ నిపుణులతో సమానంగా లేదా కొన్ని సందర్భాల్లో అంతకంటే మెరుగ్గా పనిచేయగలదు అని అన్నారు. ఎన్నో ప్రాణాంతక వ్యాధులను తొలిదశలోనే గుర్తించడంవల్ల వాటికి సరైన సమయంలో అత్యుత్తమ చికిత్స మరియు వ్యాధి నివారణలో కూడా మనం ఎంతో ప్రగతి సాధించవచ్చు. రోగ నిర్ధారణ పరీక్షలలో అయితే ఈ "కృత్రిమ మేధ" విశ్లేషణలతో, అత్యాధునిక చికిత్సా పద్ధతులతో డాక్టర్లు అద్భుతాలు సృష్టించగలరు. తద్వారా, రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ సదస్సులో దయాగ్నస్టిక్ ఇంటెలిజెన్స్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, ఏఐ-ఎనేబుల్ పర్సనలైజ్డ్ ఆంకాలజీ, ఏఐ-డ్రివెన్ రోబోటిక్ ప్రెసిషన్ సర్జరీ, ఫార్మా మరియు హాస్పిటల్ ఆపరేషన్లలో ఇన్నోవేషన్, ఎథికల్ ఏఐ, పబ్లిక్ హెల్త్ పాలసీ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు డాక్టర్. చినబాబు తెలియజేసారు.

## కళ్లు తెరిచి చూస్తే వాస్తవాలు కనిపిస్తాయి...

రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందో.. పెరిగిందో అప్పుడు తెలుస్తుంది : మంత్రి శ్రీధర్ బాబు శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) :



మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నిర్వహించిన "టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్ పో 2025" కార్యక్రమంలో ఐటి, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్యే గంధ్ర సత్యనారాయణ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూరాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందంటూ కొందరూ కావాలనే పనిగట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని... అలాంటి వారు ఒక్కసారి కళ్లు తెరిచి వాస్తవాలు తెలుసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో "టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్ పో 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "2024- 25 ఆర్థిక సంవత్సరంలో రియల్ ఎస్టేట్ ఎండ్ ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగంలో 15.4 శాతం వృద్ధి రేటు నమోదయ్యింది. నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి చెందింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం రూ.80వేల కోట్లు సమకూర్చింది. తెలంగాణ సర్వీసెస్ ఎకానమీలో ఈ రంగం వాటా 24.9 శాతం. ప్రస్తుతం రేరా దగ్గర 9744 రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ రిజిస్టర్ అయ్యాయి. ఇవి గణాంకాలు కాదు... మా హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నెమ్మదించిందటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి చెంప దెబ్బ" అని వివరించారు. ప్రతి ఒక్కరూ తలెత్తుకొని గౌరవప్రదంగా జీవించాలనే సంకల్పంతోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టాం"అని చెప్పారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న నిర్మాణ రంగం అభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. "ఈ వేదిక ద్వారా బిల్డర్లు, కొనుగోలుదారులకు ఒక్కటే స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ప్రభుత్వం మీ వెంట ఉంది. నిర్మాణ రంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉంది. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ధైర్యంగా అడుగు ముందుకు వేయండి"అని కోరారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగా శరీరాన్ని బలపరుస్తుంది,మనస్సును ప్రశాంతపరుస్తుంది : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) :



యోగా శరీరాన్ని బలపరుస్తుంది, మనస్సును ప్రశాంతపరుస్తుంది దైనందిన జీవితంలో అవగాహన బాధ్యతను పెంపొందించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ పార్క్ నందు నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరం (యోగ వేదిక) కు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం యోగ సాధన లో పాల్గొని ధ్యానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు ఆయన యోగా బృందానికి తన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. "ఒక భూమికి యోగా, ఒకే ఆరోగ్యం" అని కూడా అన్నారు, ఇది వ్యక్తిగత శ్రేయస్సు మరియు గ్రహ ఆరోగ్యం విడదీయరానివి అనే కీలకమైన సత్యాన్ని ప్రతిధ్వనిస్తుందని అన్నారు. ఈ బుద్ధిపూర్వకత ఆరోగ్యకరమైన మరియు మరింత స్థిరమైన జీవనశైలిని ఎంచుకోవడానికి అనుమతిస్తుందని, మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడంలో,మనం భూమిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభిస్తాం అని, ఇది వసుధైవ కుటుంబకం – ప్రపంచం ఒక కుటుంబం అనే శాశ్వత భారతీయ తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కాకతీయ యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందిన పరశురాం యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ / ప్రతినిధి/ రాజు యాదవ్



కాకతీయ యూనివర్సిటీలోపొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్లో ఉన్నంత వర్గం దృక్పథాలు మరియు స్థానిక సంస్థల తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ఒక అధ్యయనం అనే అంశంపై పిహెచ్డి పూర్తి చేశాడు ఇల్లంతకుంట మండలం లోని సిరిసేడు గ్రామవాసి బేనావేన పరుశురాం యాదవ్ పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందాడు చిన్ననాటి నుండే విద్యను అభ్యసించడంలో ముందుండేవాడు ఎన్ని ఆటంకాలు ఎదురైనా కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్డి చేసి పట్టా పొందాడు మొన్న వెలువడిన తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ పోస్టు సెలెక్ట్ అయ్యాడు ఇల్లంతకుంట మండలంలో ఉన్న గ్రామాలలో ఉన్న యువతకు ఇన్స్పైర్ గా నిలిచాడు గ్రామస్తులు మరియు బంధుమిత్రులు డాక్టరేట్ పొందిన పరశురాం గారికి కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు, స్నేహితులు,అభినందనలు తెలియజేశారు



# సైబరాబాద్ లో 11వ అంతర్జాతీయయోగా దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) :

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో, ది ఆర్ట్ అఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాలో పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన యోగాలో 350 మంది పోలీసు సిబ్బంది హాజరయ్యారు. యోగా సెషన్‌లో శ్వాస సంబంధిత వ్యాయామాలు, ధ్యానం, వివిధ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ డా.గజరావు భూపాల్, %ఖ్రూా%., మాట్లాడుతూ %–% "ఈ సంవత్సరం 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అనే థీమ్‌తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఎడిసిపి షమీర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు శ్రీనివాసన్, వెంకట్, శ్వేత, శ్రవణ్, హోంగార్డుల ఇన్‌ఛార్జ్ ఏసీపీ ఇంద్రవర్ధన్, %జూ=% హెడ్‌క్వార్టర్స్ ఏసీపీ అరుణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లవకుమార్, నాగరాజు రెడ్డి, వీరలింగం, హిమాకర్, జంగయ్య, ప్రసాంత్ బాబు తదితర పోలీసులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) :

ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యాదాగౌడ్, గోవింద్ చారీ, కే రాంచందర్, భేరి రాంచందర్ యాదవ్, సంగారెడ్డి, సాయన్న, నిరంజన్, పద్మారావు, గోపాల్ యాదవ్, బస్వయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్, యాదగిరి, సుధాకర్, సత్యనారాయణ, నరసింహ, సుధాకర్ రెడ్డి, రవీందర్, మహేష్ చారీ, మల్లేష్ యాదవ్, నయీమ్, కృష్ణ, నటరాజ్, తుకారామ్, అనిల్, పంచాంక్షరీ యాదవ్, మహిళా నాయకురాళు సౌజన్య, భాగ్యలక్ష్మి, కుమారి, లక్ష్మి, జయ, సుధారాణి, గౌసియా, కళ్యాణి, ముంతాజ్ బేగం, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత ,అభివృద్దే ధ్యేయం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) :



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా నవోదయ కాలనీలలో రూ. 9 కోట్ల 10 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, భూగర్భ డ్రైనేజి( %ఖ+ణ%) పైప్ లైన్ నిర్మాణము పనులకు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 9 కోట్ల 10 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, భూగర్భ డ్రైనేజి( %ఖ+ణ%) పైప్ లైన్ నిర్మాణము పనులకు, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని %ూూజ% చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. మంజూరైన అభివృధి పనుల వివరాలు

1.నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.8 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు నిర్మాణం పనులకు
2.నల్లగండ్ల హుడా కాలనీ లో గల సాయి గ్రీన్ మెడోస్ లో రూ.24.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పనులకులి
3.నవోదయ కాలనీ లో రూ.36.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(%ఖ+ణ%) పైప్ లైన్ నిర్మాణం పనులకు

పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని %ూూజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# విశ్వకర్మ ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు...బిరుదోజు ఉష
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 21

తెలంగాణ సిద్ధాంతకర్త మన విశ్వకర్మ జాతి ముద్దుబిడ్డ విశ్వకర్మ ప్రొఫెసర్ జయశంకర్ కి14వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి

# జయశంకర్ గారే తెలంగాణ ఆత్మ

ఉద్యమ పితామహుడికి ఘన నివాళి%ొ% బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ రంగారెడ్డి, జూన్ 21(ప్రజా గొంతుక)



తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. ఆయన కలలు కండిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. విద్యార్థి దశ నుంచే ప్రజా ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయన జీవిత సారాంశం. నేటి యువతకు ఆయన ఆలోచనలు చేరవేయడం సమాజం పట్ల మన బాధ్యత. తెలంగాణ సాధించిన తర్వాత ఉద్యమ విలువల సంరక్షణకు ఆయన ఆశయాలే మార్గదర్శకంగా ఉండాలి," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, హీరేకర్ రవి తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ"జయశంకర్ కలల తెలంగాణను సాకారం చేయాలంటే కార్యకర్తలు సామాజిక మార్పు దిశగా కృషి చేయాలి. అభివృద్ధి, స్వాభిమాన తెలంగాణకు ఆయన చూపిన మార్గమే స్ఫూర్తిగా ఉండాలి. ఉద్యమ పితామహుడి సేవలను తరం తరానికి చేరవేయడమే నిజమైన నివాళి," అని అభిప్రాయపడ్డారు.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించగా, అనంతరం ఆయన జీవితంపై చర్చ జరుగింది. ఉద్యమ స్ఫూర్తిని ప్రేరణగా తీసుకొని ప్రజలలోకి ఆయన భావాలను విస్తృతంగా తీసుకెళ్లాలనే తీర్మానం చేశారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 40 ట్రాక్టర్ల ఇసుక స్వాధీనం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 40 ట్రాక్టర్ల ఇసుకను దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్ శనివారం స్వాధీనం చేసుకున్నారు. గోదావరి నుంచి కొందరు అక్రమంగా ఇసుకను తరలించి, గ్రామంలో నిల్వ ఉంచిన సమాచారాన్ని తెలుసుకున్న తహసిల్దార్... శనివారం గ్రామంలో తనిఖీలు చేపట్టగా గ్రామ శివారు ప్రాంతాలలో నిల్వ ఉన్న సుమారు 40 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను తాసిల్దార్ ఆధ్వర్యంలో గిర్ధావర్ కల్లూరి. వెంకటేశ్వరరావు పంచనామా నిర్వహించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025

# యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చు... డిసిపి కరుణాకర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చనీ డిసిపి కరుణాకర్ అన్నారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి జ్యోతి ప్రజలను చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలనీ, యోగా ద్వార రోగాల బారిన పడకుండా కాపాడు కోవచ్చనీ, పిల్లల నుండి పెద్దల వరకు యోగా చేయ్యవచ్చనీ, యోగ చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చనీ అన్నారు. అసంక్రమిత వ్యాధులు సోకకుండా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ మాడిఫికేషన్ చేసుకోవడానికి యోగా చాలా అవసరం అన్నారు. అనంతరం యోగ సేవలు అందించిన ఉద్యోగులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజగోపాల్, రామచంద్ర మిషన్ ప్రతినిధి అంజనా దేవి, పతంజలి యోగ నుండి మమత , జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ అరుణ, వైద్య అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు రామచంద్ర మిషన్ యోగ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక యోగా శిక్షణ

సేవా భారతి సఖి సెంటర్ ఆధ్వర్యంలో నల్లగొండలో కార్యక్రమం
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 21:



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డైట్ ప్రాంగణంలో సేవా భారతి మరియు సఖి సెంటర్ సంయుక్తంగా విద్యార్థుల కోసం ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.యోగా నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామాలు, ధ్యానాలు నేర్చుకున్నారు. శరీర ధృడతతో పాటు మానసిక స్పష్టతను కలిగించే యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేవా భారతి అధ్యక్షులు శిరీష్ , సఖి సెంటర్ నిర్వాహకులు శ్రీమతి సునీత రెడ్డి, వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నాగిరెడ్డి , పర్యావరణ ప్రేమికులు సురేష్ గుప్తా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , చంద్రమౌళి , భీమనపల్లి శ్రీకాంత్, యోగి, సేవా భారతి మరియు సఖి సెంటర్ వాలంటీర్లు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారిలో శారీరక, మానసిక శ్రమను సమతుల్యంగా తీర్చే యోగా ప్రాధాన్యతను పరిచయం చేయడం ఈ కార్యక్రమ లక్ష్యంగా నిలిచింది. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# త్రినిటి విద్యా సంస్థల ఆధ్వర్యంలో యోగ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంస్థ అధిపతులు కలిసికట్టుగా 12 సూర్య నమస్కారాలు , తడాసనం,వజ్రాసనం పాదోక్తాసనం శీర్షాసనం లను ఉదయం 6:30 నుండి 8 గంటల వరకు ఆసనాలతో భంగిమలు ఆర్టీసీ ఆవరణలో ప్రదర్శించారు ఈ ప్రదర్శనను ఉద్దేశించి డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జయిని మంజుల గారు ఈ ఒక్కరోజు ఇన్స్పిరేషన్ తీసుకొని మిగతా 364 రోజులు తమ తమ ఇండ్లలో అందరూ ఉదయాన్నే ఒక అర్ధగంట వ్యాయామం ఆసనాలు చేయాలని దీనివలన ఉబకాయం రాదని రక్తప్రసరణ అదుపులో ఉంటుందని శరీర భాగాలు ఉత్సాహంగా ఉంటాయని మనసు ఉల్లాసంగా ఉంటుందని ఏకాగ్రత పెరుగుతుందని భారత యోగ విద్యను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి ప్రపంచ యోగా దినోత్సవాన్ని మనమందరం జరుపుకోవడం గర్వంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు, త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ వచ్చిన మంజుల, సమన్వయకర్తలు శివరాణి మాలిక్ ఉపాధ్యాయినిఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం పై నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అర్హులైన ప్రజలకు పరిహారం అందిస్తాం...
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





సింగరేణి గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములు కోల్పోతున్న అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించిన సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెల్లింపు పై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో సింగరేణి ఆర్జి 1 మైనింగ్ లీజు క్రింద 269 ఎకరాలలో సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూములు సింగరేణి లీజు భూముల ఉన్నాయని, ఒక్కో సర్వే నెంబర్ లో ఉన్న భూమి పై 4, 5 రైతులు యాజమాన్య హక్కు క్లెయిమ్ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి పట్టాలు అధికారికంగా లేనప్పటికీ కబ్జాలో ఉన్న ప్రజలు నష్టపోతారని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఎకరానికి 6 లక్షల 50 వేల రూపాయల పరిహారం అందించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరిహారం అర్హులైన వారికి మాత్రమే చేరే విధంగా జాబితా రూపొందించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రజల సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే సింగరేణి మైనింగ్ లీజ్ పరిహారం చెల్లించడం జరుగుతుందని, జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాల సమస్యలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎవరి కబ్జాలో భూమి ఉందో పరిశీలించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరుగుతుందని అన్నారు.రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం ప్రకారం భూ హక్కులను గ్రామ సభలో చదివి వినిపించామని, దీని పై ఉన్న అభ్యంతరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి సర్వే నెంబర్ పరిధిలో ఎంత భూమి ఉంది, ఎవరి ఆధీనంలో ఉందో పరిశీలించి పరిహారం అందిస్తామని, వివాదరహిత భూములకు వారం రోజులలో పరిహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జి. యం.ఆర్. జి.1 లలిత్ కుమార్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు చరిత్రలో అతిపెద్ద యోగా డే వేడుకలు,

అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 21,



హాజరైన వేలాదిమంది విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు,రెండు గంటల పాటు నిర్విరామంగా యోగావిన్యాసాలు.యోగా విశిష్టతను తెలిపేలా యోగా భంగిమలు.యోగా దినచర్యలో భాగం కావాలి ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా సువర్ణ అవకాశం,పటాన్చెరు చరిత్రలోనే అతిపెద్ద యోగా డే వేడుకలు,సమాజం నుండి డ్రగ్స్ నువెలివేయాలి.పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి,పటాన్చెరు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు చరిత్రలోనే మొట్ట మొదటిసారి వేలాదిమందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 6:30 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ. ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక, శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో. మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక, ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు. యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు.ఈ సందర్భంగా పటాన్చెరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ కల్చర్ ఎక్కువగా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# భారతదేశం యోగాను ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వంగా అందించింది

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు ప్రజా గొంతుక /మల్యాల



భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శనివారం రోజున మల్యాల మండల కేంద్రంలో శ్రీ సాయి విద్యా మందిర్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ.యోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని. శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని ఆత్మశుద్ధిని చేస్తుందని,యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందని, యోగాను ప్రతిరోజు కార్యక్రమం లాగానే అలవర్చుకోవాలని తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేసి నేడు దాదాపు 190 పైగా ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నాయి అన్నారు. చైనా అమెరికా జపాన్ వంటి దేశాలు తమ పాఠశాలల్లో యోగాను ప్రవేశపెట్టాయన్నారు.వన్ ఎర్త్ వన్ హెల్త్,ప్రపంచ శాంతిని ప్రపంచం మొత్తం ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేది భారతదేశం అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాల దయానంద్ గారు. మాజీ ఎంపిటిసి కొణిదెల రాజన్న. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. కిల్లేటి రమేష్. మహిపాల్ రెడ్డి. కొక్కెర మల్లేష్ యాదవ్. పోరెడ్డి రంజిత్. గడ్డం నడిపి మల్లేశం. కోను శ్రీనివాస్. గుండేటి గంగారం. నీలం రవి. రుత్త కిషన్. జిల్లాల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మాజీ ఎంపిటిసి పరామర్శ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాజు యాదవ్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గజర్ల అశోక్, ని వారి స్వగ్రామం వెనిషాలలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మర్యాదపూర్వకంగా కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, అమరుడైన గాజర్ల రవి ఫోటోకి పూలమాలలు వేసి,కన్నీటి జోహార్లు తెలుపుతూ నివాళు లు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశినా గజర్ల రవి కి జోహార్లు తెలుపుతున్నామన్నారు. ఉన్న ఊరిని కన్న వాళ్ళని వదిలి ఈ సమాజమే నా తల్లిదండ్రులు అంటూ,సమాజ విముక్తి తన ముందున్న కర్తవ్యం అని అడవి బాట పట్టరన్నారు. మావోయిస్ట్ ఉద్యమంలో దశాబ్దాల కాలం పనిచేసి సమసమాజ స్థాపన కోసం అమరులయ్యారని ఇ సందర్భంగా పేర్కొన్నారు. వాసాల రామస్వామి తో పాటు కుమార్ యాదవ్, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ నాయకులు బాబా సమీర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు మాసశేఖర్

ఉప్పల్/ ప్రజా గొంతుక ప్రతినిధి 21 జూన్ 2025

ఉప్పల్ నియోజకవర్గంలోని శిల్పిన డివిజన్ చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు పుట్టినరోజులు వేడుకలకు ప్రత్యేకంగా అభినందన తెలియజేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నభి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి కృషి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఆగస్టు 15 నాటికి జిల్లాలో భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలో ఎలిగేడు మినహా మిగిలిన మండలాల్లో ఉన్న 200 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి భూ సమస్యల పై 15 వేల 916 దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీటిని పరిశీలించి ఆగస్టు 15 నాటికి పరిష్కరించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తంగడపల్లి లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్14వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శనివారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ చౌటుప్పల మండలం మున్సిపాలిటీ అధ్యక్షులు కన్వీనర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి గ్రామంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్14 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా బతికిన ప్రొఫెసర్ జయశంకర్ గారిని స్మరిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్సార్ ది ప్రత్యేక స్థానం అన్నారు జయశంకర్సార్ మార్గంలో కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంసాకారమైంది. తొమ్మిదిన్నరేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచిందని బాధిత సమాజం గళం విప్పినప్పుడు.. విద్యావంతులు కలం పట్టాలి' అనే ఉద్బోధను జీవితాంతం ఆచరించిన జయశంకర్సార్ నడిచిన దారిని అనుసరించటమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళీ అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవ రెడ్డి, మాజీరైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శీనువాసుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కృష్ణ,ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,మెట్టు మహేశ్వర్ రెడ్డి,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్,యువత అధ్యక్షులు మునుకుంట్ల నరసింహ గౌడ్, మాజీ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు కొండ యాదగిరి గంగాదేవి రమేష్ బాబు ముషీర్ శిగ మహేష్ గౌడ్ పొట్లపల్లి శివ చెవగోని మహేష్ గౌడ్ ఈడుదుల రాంప్రసాద్ యాదవ్ చిదుగుళ్ల లింగస్వామి ఆంజనేయులు గౌడ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలని సంతకాల సేకరణ

ప్రజా గొంతుక బాలానగర్



కూకట్ పల్లి నియోజకవర్గం లోనీ బాలానగర్ మండలం లో శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలి అని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శోభన బస్ స్టాప్ లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ.. శోభన బస్ స్టాప్ లో శనివారం వందలాది మంది రోడ్లు దాటుతుంటారు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక రోడ్ క్రాసింగ్ చాలా దూరం ఉండటం తో బ్రిడ్జి ఎక్కి క్రాస్ చేస్తూ చాలా ఇబ్బంది లు పడుతున్నారని ఇప్పటి వరకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారని చాలా మంది క్షత గాత్రులు అయినారని ప్రతిరోజు రాజుకాలని లోనీ వార్డ్ ఆఫీస్ దగ్గర ప్రభుత్వ స్కూల్ కీ ఫతేనగర్, గౌతమ్ నగర్, శోభన కాలనీ నుండి వస్తుంటారని పిల్లలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక పోవడం తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీ.హెచ్.ఎం.సి నుండి వచ్చిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి ని అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేరోజ్ గూడ లో ఎవరికీ ఉపయోగం కానీ ప్రాంతంలో నిర్మాణం చేసి ప్రభుత్వ ధనాన్ని నిర్వీర్యం చేశారు అని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలని హెచ్చరించారు.లేని పక్షంలో ప్రజలను వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని ఆందోళన పోరాటాలు చేస్తాం అని హెచ్చరించారు.ప్రజా పాలన అంటే ప్రజలకు అవసరం అయిన వాటిని నిర్మాణాలు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యులురాలు ఏ.విజయ, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 144 కోట్ల 84 లక్షల రైతు భరోసా నిధులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతు భరోసా నిధుల విడుదల పై పత్రిక ప్రకటన విడుదల ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

144 కోట్ల 84 లక్షల రైతు భరోసా నిధులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో రైతు భరోసా పెట్టుబడి సాయం అందించుటకు వానాకాలం 2025- 26 సంవత్సరానికి గాను జూన్ 20 నాటికి మొదటి ఐదు రోజులలో 1,41,776 మంది రైతులకు 130,13,36,985 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాగా, నేడు అనగా శనివారం రోజున 4,290 మంది రైతుల ఖాతాల్లో 14 కోట్ల 71 లక్షల 09 వేల 230 రూపాయలు జమ అయ్యాయని అన్నారు.నేటి వరకు జిల్లాలో మొత్తము లక్షా 46 వేల 066 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో రూపాయలు 144 కోట్ల 84 లక్షల 46 వేల 215 రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

| Sl. No. | Date | Name of the District | Name of the Mandal | No of Villages | Application forms distributed in the village (Yes/No) | Total No. of applications received in the village | Survey Number related issues in my PPB (8) | | | Corrections related to already existing Sy. Nos in my PPB (9) | | | Entered in Prohibited Property List (10) | | Record of Rights and Others (11) | | | | | | Any adverse report noticed during the conduct of Revenue Sadassulu, if any (Yes/No) if yes give details | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | Missing Survey Number (in online records) | Pending Mutation /Court Orders | DS Pending | Extent | Land Nature/Type/ Classification/ manner in which acquired | Pattadar Details( Name, Father/ husband name..) | For deletion from prohibited List | Inclusion in the prohibited list | Assigned land issues | ORC not issued | 38E certificate to not issued | [illegible] | Land acquisition | Others | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8(a) | 8(b) | 8(c) | 9(a) | 9(b) | 9(c) | 10(a) | 10(b) | 11(a) | 11(b) | 11(c) | 11(d) | 11(e) | 11(f) | 12 | 13 |
| 1 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Peddapalli | 23 | Yes | 2508 | 702 | 73 | 100 | 186 | 45 | 25 | 24 | 1 | 267 | 15 | 0 | 151 | 6 | 913 | 0 | |
| 2 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Odela | 11 | Yes | 1267 | 294 | 73 | 38 | 125 | 13 | 23 | 1 | 1 | 151 | 0 | 0 | 110 | 57 | 381 | | |
| 3 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Sulthanabad | 21 | Yes | 1438 | 145 | 81 | 79 | 94 | 11 | 20 | 6 | 0 | 216 | 5 | 0 | 100 | 0 | 681 | | |
| 4 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Julapalli | 7 | Yes | 2081 | 80 | 62 | 18 | 43 | 2 | 5 | 3 | 0 | 463 | 0 | 0 | 85 | 0 | 1300 | | |
| 5 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Dharmaram | 16 | Yes | 1675 | 470 | 65 | 137 | 101 | 24 | 14 | 8 | 5 | 121 | 0 | 0 | 126 | 0 | 604 | | |
| 6 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Ramagundam | 7 | Yes | 124 | 11 | 28 | 8 | 1 | 1 | 8 | 1 | 0 | 0 | 0 | 0 | 20 | 0 | 46 | | |
| 7 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Anthergaon | 14 | Yes | 940 | 83 | 29 | 39 | 64 | 21 | 6 | 3 | 0 | 498 | 0 | 0 | 88 | 18 | 133 | | |
| 8 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Palakurthy | 10 | Yes | 617 | 118 | 39 | 38 | 35 | 10 | 6 | 8 | 0 | 23 | 0 | 0 | 82 | 0 | 262 | | |
| 9 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Srirampur | 17 | yes | 1381 | 279 | 37 | 49 | 58 | 12 | 24 | 0 | 0 | 43 | 0 | 0 | 157 | 0 | 722 | | |
| 10 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Kamanpur | 11 | Yes | 393 | 78 | 22 | 26 | 37 | 1 | 9 | 0 | 0 | 57 | 0 | 0 | 64 | 0 | 99 | | |
| 11 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Ramagiri | 14 | Yes | 353 | 16 | 10 | 19 | 8 | 10 | 2 | 4 | 0 | 53 | 0 | 0 | 38 | 0 | 193 | | |
| 12 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Manthani | 34 | Yes | 1681 | 302 | 81 | 101 | 200 | 45 | 35 | 19 | 1 | 121 | 0 | 0 | 243 | 0 | 533 | | |
| 13 | 03.06.2025 to 19.06.2025 | Peddapally | Mutharam(MNT) | 15 | Yes | 1478 | 157 | 30 | 95 | 96 | 18 | 41 | 7 | 1 | 143 | 0 | 0 | 123 | 2 | 765 | | |
| | | | DISTRICT TOTAL | 200 | 0 | 15916 | 2715 | 630 | 745 | 1048 | 213 | 218 | 82 | 9 | 2154 | 20 | 0 | 1387 | 83 | 6632 | | |

# కౌశిక్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్

-బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి
-వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్ అని అలాంటి వ్యక్తికి ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలపడం సిగ్గుచేటని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన నిరాధారమైన ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు ఓ క్వారీ యజమానిని బెదిరించిన కేసులో చట్ట ప్రకారమే కౌశిక్ రెడ్డి ని పోలీసులు అరెస్టు చేశారని ఈ కేసులో రాజకీయ ప్రమేయం లేదన్నారు తెలంగాణ ప్రజలు ఎవరు ఏం చేశారు? చేస్తున్నారో అన్ని గమనిస్తున్నారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే ముందు ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని కలకోట్ల యాకుబ్ హితువు పలికారు.





# పైడిగూడెం లో వైద్య శిబిరం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పైడిగూడెం, గౌరారం గ్రామాలలో వైద్యాధికారి డాక్టర్ రేణుకా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల వల్ల ఈ వ్యాధులు సంభవిస్తాయని, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. వర్షాకాలంలో వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 39 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ ఎన్ వెంకట నర్సమ్మ, హెచ్ ఎ నాగేశ్వరావు, ఎఎన్ఎమ్ పార్వతి, ఎమ్ఎల్ హెచ్పి శిరీష, ఆశాలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025

# ఘనంగా జయశంకర్ 14వ వర్ధంతి

గండీడ్ జూన్ 21 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి 14వ వర్ధంతి సందర్భంగా అతను చిత్రపటానికి పూలం దండ వేసి నివాళు లర్పించడం జరిగింది జయశంకర్ 1934 ఆగస్టు ఆరో తారీకు రోజు వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో లక్ష్మీకాంతరావు మరియు మహాలక్ష్మి దంపతులకు జన్మించారు. 1952లో ముల్కి ఆందోళనలో పాల్గొనడానికి కూడా ఆయన బస్సులో బయలుదేరాడు 1962లో ప్రాంతాన్ని కుదిపేసిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో చేరారు ప్రత్యేక రాష్ట్రం కోసం అవగాహన కల్పించడం ద్వారా ఆయన తెలంగాణ కోసం తన పోరాటాన్ని కొనసాగించారు ఆయనను అసలు తెలంగాణ సిద్ధాంతకర్తగా పిలుస్తారు నాన్ ముల్కీ గో బ్యాక్ మరియు ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమాలతో ఆయన పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో చాలా చురుకుగా ఉన్నారు జయశంకర్ వివాహం చేసుకోలేదు మరి జీవితాంతం బ్రహ్మచారిగానే ఉన్నాడు చివరిగా ఆయన కడుపు క్యాన్సర్ తో పోరాడుతూ జూన్ 21, 2011 రోజు మరణించారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆశన్న, మాజీ ఎంపిటిసి బాలయ్య,దోమ రామచంద్ర రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బోరు కృష్ణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నప్ప, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు కామి వెంకట్ రాములు, అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య, కొమిరెడ్డిపల్లి హెచ్ఎం సేవియా, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కర్రె మహేందర్, ర్యాకం కేశవులు, చిట్లపల్లి మల్కన్న, చెన్నారెడ్డి, హస్నాబాద్ చంద్రయ్య,అనిల్ వెంకటయ్య, దుర్గా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత అందరి సామాజిక బాధ్యత..

## అదనపు డిఆర్డిఓ రవీందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







పెద్దపల్లి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం మనందరి సామాజిక బాధ్యతని , ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు. శనివారం అదనపు డిఆర్డిఓ రవీందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెర్ప్ లోని డిపిఎం లు, ఏపిఎం లు , సిసి లు మెప్మా సిబ్బందికి ఏర్పాటు చేసిన ఉల్లాస్ యాప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ, దేశంలో మహిళల అక్షరాస్యతలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన సెర్ప్, అడల్ట్ విద్యా, తెలంగాణ ఓపెన్ స్కూల్, 2 సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో 100% సాధించాలని కోరారు. జిల్లాలోని స్వశక్తి సంఘ మహిళలను కేంద్రంగా ముందుగా అక్షరాస్యులని చేయటం కొరకు ఇప్పటికే 90% సర్వే పూర్తి చేయటం జరిగిందని మరో రెండు మూడు రోజుల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసి "ఉల్లావ్" యాప్ లో ఎంట్రీ చేయాలని ఆయన కోరారు. సర్వే పూర్తి చేసాక ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక చదువుకున్న మహిళ వాలంటీర్ గా ముందుకు వచ్చి నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా చదవటం, రాయటం వచ్చిన మహిళల్ని, ఓపెన్ స్కూల్ విధానంలో 10వ తరగతి , ఇంటర్ పరీక్షలు రాయటం కొరకు అడ్మిషన్లు చేయించాలని ఆయన కోరారు. మహిళల కుటుంబాలలో ఉన్న 18 సం॥ల కంటే తక్కువ ఉన్న దివ్యాంగుల పిల్లల వివరాల్ని కూడా ఈ సర్వేలో సేకరించి మండల కేంద్రాల్లోని "భవిత" కేంద్రాలకు అనుసంధానం చేసి వారికి ఫిజియోథెరపి, స్పీచ్ థెరఫి లాంటి సేవల్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. హైదరాబాద్లో శిక్షణ పొందిన అడల్ట్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన సిఆర్పి లు సెర్ప్, మెప్మా సిబ్బంది అందరికి "ఉల్లాప్" అప్ లో ఎంట్రీ కొరకు అవగాహన కల్పించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపిఓ శ్రీనివాస్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ కార్యదర్శి హన్మంత్, జిసిడిఓ కవిత, సెర్ప్ డిపిఎం కె.రవి లుఏపిఎం లు , సిసి లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శివప్రసాద్ ను సన్మానించిన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి

ప్రజాగొంతుక ప్రతినిధి//కాల్వశ్రీరాంపూర్





ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు వారధులుగా పనిచేస్తారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి లు అన్నారు.
శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన టి యు డబ్ల్యూ జె ఐ జేయు జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు బాల శివప్రసాద్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పలువురు నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు. బాల శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆడెపు రాజు, బైరం రమేష్, కదురు సతీష్, పుప్పాల నాగార్జున రావు, జెట్టి దేవన్న, గోనే శ్యామ్, మాదాసి చందు,మాజీ మండల రైతు సమితి అధ్యక్షుడు నిదానపురం దేవయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం. బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సారంగపాణి,సీనియర్ నాయకులు బొమ్మ శ్రీనివాస్,జక్కెన బోయిన కనకయ్య, బర్ల తిరుపతి, ఉయ్యాల ఓదెలు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు యోగ చేయండి

## ఆరోగ్యంగా ఉండండి

గండీడ్, జూన్ 21 ప్రజా గొంతుక న్యూస్





ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి అని. చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి అన్నారు, గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో యోగ తప్పకుండా చేయాలి. ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల మీ మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు, శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది రక్తపోటులో గణనీయమైన తగ్గింపు ఉంటుంది, యోగా అనేది శ్వాస మీద ధ్యాస, పురాతన అభ్యాసం అని అన్నారు,సంపూర్ణ ఆరోగ్యానికి డాక్టర్ సూచించే ప్రథమ ఔషధం యోగ, దీని సాధన తో ఆరోగ్యం సంపూర్ణ సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతుంది,సాధారణ శారీరక వ్యాయామం కన్నా ఎక్కువగా ప్రయోజనాలు యోగా ద్వారా ఉపయోగపడుతున్నాయి, అని అన్నారు,కార్యక్రమంలో , ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్, కె.వెంకటయ్య, కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జైలుకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాజు యాదవ్

హుజూరాబాద్ శాసన సభ్యునిగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల పరువు తీస్తున్నాడు తెలంగాణ రాష్ట్రంలో హుజూరాబాద్ నియోజకవర్గానికి రాజకీయ పరంగా వ్యాపార పరంగా గొప్ప పేరు ఉన్నటువంటి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో హుజూరాబాద్ నియోజకవర్గం పేరు చెబితే ఎదుటి వ్యక్తి నవ్వుకునేలా చేస్తున్నాడు కౌశిక్ రెడ్డి ని ఒక బ్లాక్మెయిల్ కేసులో పోలీసులు అరెస్ట్ చేస్తే అయినేదో స్వతంత్ర పోరాటంలో ఉద్యమకారుడిలా ఫీల్ అవుతున్నడుఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు వసూలు చేసి డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించకుండా డబ్బులను కాజేసిన నువ్వు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీద అబండాలు వెయ్యడం తగదు బ్లాక్మెయిల్ అనే పదానికి అర్థమే నువ్వు కౌశిక్ రెడ్డి గేలిపించకపోతే కుటుంబంతో సహా చస్తానని బెదిరించినోడివి నువ్వు రేవంతన్న పాలనలో నీలాంటి దొంగలను బ్లాక్మెయిల్ గాళ్లను శిక్షించే బాధ్యత ఈ ప్రజా పభుత్వానిదిఈ ప్రకటనలో శ్రీకాంత్ గారితో పాటు జమ్మికుంట పట్టణ %చీూఖ×% అధ్యక్షులు బిసాడి వంశీ రాజేష్ వంశీ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పత్రిక ప్రకటన

ప్రజా గొంతుక ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి పట్టణ వాసులకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ , పెద్దపల్లి నందు గల సర్వీసింగ్ సెంటర్ ను అద్దె ప్రాతి పదికన కేటాయించుటకు తేదీ: 06.06.2025 రోజున ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వ ఐ. టి. ఐ. పెద్దపల్లి నందు వేలం జరిగింది. ఇట్టి వేలం కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చెయ్యడం జరిగింది. కావున తేదీ: 30.06.2025 రోజున ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వ ఐ. టి. ఐ. పెద్దపల్లి నందు మరల వేలం జరుపబడును. ఇట్టి వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు తేదీ: 23.06.2025 నుండి 27 .06.2025 వరకు ప్రభుత్వ ఐ. టి. ఐ పెద్దపల్లి కార్యాలయము పని వేళలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధరఖాస్తు పొందగలరు. ఇట్టి ధరఖాస్తు తో పాటు రూపాయలు 15000/- ధరావతు మొత్తం (ఈఎండి) డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణ ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐ. టి. ఐ పెద్దపల్లి పేరు పై చెల్లుబాటు యగు విధముగా తేదీ :27.06.2025 సాయంత్రం 5.00 గంటల లోపు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, పెద్దపల్లి కార్యాలయములో దాఖలు పర్చగలరని బుసి రెడ్డి వెంకట రెడ్డి , ప్రిన్సిపల్ తెలిపినారు.

సమాచారం కొరకు మొబైల్ . నెం.9703113881,9989616132 లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

# రాష్ట్ర నూతన మంత్రులను కలిసిన ట్రస్మా ప్రతినిధులు

ప్రజా గొంతుక    కుత్బుల్లాపూర్





తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ , తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 214 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు గత రెండు సంవత్సరాలుగా నిధులు ఇవ్వకపోవడం వలన 214 పాఠశాలల యాజమాన్యాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఇప్పటి వరకు బకాయిలు ఉన్నటువంటి నిధులను వెంటనే ఇప్పించవలసిందిగా కోరారు. మంత్రులు సానుకూలంగా స్పందించి మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ,రాష్ట్ర కోశాధికారి, ఎస్ జయసింహ గౌడ్ , అచ్చంపేట జిల్లా నుండి రాష్ట్ర అడ్వైజర్ సీఎం రెడ్డి , కరీంనగర్ జిల్లా నాయకులు సురేందర్, మహబూబాద్ జిల్లా నాయకులు నరేష్ రెడ్డి, జనగాం జిల్లా నాయకులు ఉపేందర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా కోశాధికారి పరుశురాం గౌడ్, బాలానగర్ మండల అధ్యక్షులు సుశీల్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శిలు జి తిరుపతిరెడ్డి, కే నర్సిరెడ్డి, కోశాధికారి కే శ్రీకాంత్, మండల జాయింట్ సెక్రెటరీ రవిరాజ, బల్వంత్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విద్యార్థులకు వివిధ రకాల మాదకద్రవ్యాల పైన అవగాహన






ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రస్తుతం జరుగుతున్న మాదకద్రవ్యాల నిరోధక వారోత్సవాల భాగంగా, నర్మెట్ట ఎస్సై నగేష్ మరియు ట్రైనింగ్ ఎస్సై రోహిత్ మరియు పోలీస్ సిబ్బంది కలిసి నర్మెట్ట మండలంలోని మోడల్ స్కూల్లో 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు వివిధ రకాల మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సై నగేష్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిస అవడం వలన వారి సమయం మరియు ఆరోగ్యం వృధా చేసుకుంటారు అని విచక్షణను కోల్పోయి నేరస్తులుగా తయారవుతున్నారు అని అన్నారు. గంజాయి సరఫరా చేసిన, సేవించిన వారు గురించి తక్షణమే 1908 కి కాల్ చేసి చెప్పాలని తెలియజేశారు.



## ఘనంగా యోగ డే

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పలోని శ్రీ గాయత్రి కళాశాలలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం గాయత్రి గార్డెన్లో హరీష్ యోగ మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల కాంగ్రెస్పాండెంట్ శ్రీ భీమిలి సుభాష్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ఈ ప్రారంభించారు అనంతర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగా ఒక భారతీయ జీవన విధానం అని మన పూర్వీకులు, ఋషులు దీన్ని సాధన చేసి మనకు అందించారని చెప్పారు యోగ చేయడం వల్ల మానసిక ఉల్లాసం శరీరక దృఢత్వం పొందవచ్చని ఈ ఆధునిక యుగంలో విద్యార్థులు యువత మరియు పెద్దవారు తమ పని ఒత్తిడి వల్ల ఆందోళన పొంగుబాటుకు నిరుత్సాహం అలసట గురవుతున్నారని చిన్న వయసులోనే అధిక రక్తపోటు మధుమేహం ఉబకాయం వంటి దీర్ఘకాలిక రోగాలకు గురి అవుతున్నారా అని వాటి నుండి విముక్తి పొందాలంటే యోగ సాధన ఒక చక్కటి మార్గమని చెప్పారు విద్యార్థులు జంక్ ఫుడ్ తినవద్దని సమయానికి నిద్రలేవాలని తెలిపారు శ్రీ గాయత్రి కళాశాల చైర్మన్ శ్రీ బండరు మయూరి రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే మనసుకు కోరికలు వారి ఆధీనంలో ఉండాలని యోగ ద్వారా వారి శరీరాన్ని మనసుని సంయోగం చేస్తే ఒక మార్గం అని తెలిపారు ఈరోజుల్లో ప్రశాంతమైన జీవనానికి యోగా ఒక చీకటి మార్గమని యోగ సాధన ద్వారా ఏ అనారోగ్య సమస్యలు లేకుండా ఎక్కువకాలం జీవించే అవకాశం ఉంటుందని మనసుపై అధిపతి ఉంటే విద్యార్థులు దేనినైనా సాధించవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## ఓదెల ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టంను అందించిన పూర్వ విద్యార్థులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో చదివి నాప్పటి జ్ఞాపకాలు మర్చిపోలేక ఉన్నంత స్థానంలో ఎదిగిన విద్యార్థులు హైస్కూల్ కు ఎల్లప్పుడు గుర్తుండిపోయే సౌండ్ సిస్టంను గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ కలిసి శనివారం అందజేశారు. విద్యార్థులను ఎంఈఓ రమేష్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మెరుగు భీష్మ చారి నేత, రంగయ్య, అరుకాల తిరుపతి, నూ తి శంకర్ ,నాగపురి రాజు, రమేష్, సూత్రాల సునీత, మిట్టపల్లి శంకర్, బీరం మోహన్, శ్రీరాముల శ్రీనివాస్, సుమలత, ఆర్ శ్రీనివాస్, కే రవీందర్, రమేష్, రామకృష్ణ, రమ్య, రూప, కవిత, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ 14 వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్శనివారం రోజున తెలంగాణ ఉద్యమకారులు మన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ సార్ 14వ వర్ధంతి సందర్భంగా వారి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు హెచ్చరించడం జరిగింది స్వర్ణఖర సంఘం మండల అధ్యక్షులు కందుకూరి కిషోర్ గారు ప్రధాన కార్యదర్శి ముట్టు కున్నోజు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇటి కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సంపూర్ణ చారి జిల్లా కార్యవర్గ సభ్యులు మురెళ్ళ బ్రహ్మచారి పాండు చారి శ్రీనివాస్ చారి ప్రసాద్ సతీష్ పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని అంకితమిచ్చిన ఆచార్య జయశంకర్

### -బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ఆచార్య జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం 125 - గాజుల రామారం డివిజన్ మల్లారెడ్డి కాలనీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సమస్యకు ఒకే ఒక పరిష్కారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అని నమ్మి ప్రజలను చైతన్య పరిచిన మహెూన్నత నాయకులు ఆచార్య జయశంకర్ అని అన్నారు.అనంతరం సీనియర్ ఉద్యమ నాయకులు కస్తూరి బాల్ రాజ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కస్తూరి బాల్ రాజ్ ను శాలువాతో సత్కరించగా సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, కస్తూరి బాల్ రాజ్ కి వారి తండ్రి కస్తూరి రాజమౌళి గారి జ్ఞాపకార్థం రూపొందించిన చిత్ర పటాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుకరింపచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ ఉద్యమ నాయకులు కస్తూరి బాలరాజ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, సమ్మయ్య యాదవ్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, రాములు గౌడ్, ఆసిఫ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ లో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణంలో గల గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు యోగ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు యోగాసనాలు వేసి అందరినీ అలరించారు . వారి అద్భుత యోగ ప్రదర్శన అబ్బురపరిచింది. వారు సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, యోగాసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడలో ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, ఆరోగ్యాన్ని మనము యోగ ద్వారా సాధించవచ్చని బాల్యం నుండే యోగాసనాలు విద్యార్థులు నిర్వహించినట్లయితే వారికి ఉత్సాహము, జ్ఞానము , చక్కని ఆరోగ్యము, లభిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని సాధించాలి...



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 21)రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు అని, నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కొల్చారం మండలం సంగయ్యపేట్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడతగా ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేయగా ఇండ్లకు మార్కింగ్ వేగవంతంగా ఇవ్వడం జరిగిందన్నారులబ్దిదారులతో నేరుగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా సహకరిస్తామన్నారు.ఇండ్ల నిర్మాణాలలో అధికారులు లబ్దిదారుని కి అండగా ఉంటూ వెన్నంటి ప్రోత్సహించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయిస్తామని,అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ర్మాణాలలో వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తారన్నారు.వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇల్లు త్వరితగతిన నిర్మించుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహిస్తామన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరు..

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ సీఎం రేవంత్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ సంక్షేమ, మైనారిటీ, దివ్యాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి..దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ మండలం జగనాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను కలిసి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్కు లేఖ ధార విన్నవించడంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగన్నాథపూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం 17.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాయికల్ మండలంలోని నూరు శాతం గిరిజన ప్రాంతమైన జగన్నాథపూర్ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని, జగన్నాథ్ పూర్ బోర్నపల్లి వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయనున్నారు.జగన్నాథపూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తోపాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేశారని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## అంతర్జాతీయ యోగ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్పల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.98 మంది విద్యార్థులు ఉదయం 6:30 నుండి 7:45 వరకు యోగా అభ్యసన చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే శివకుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క శారీరక మానసిక వికాసం కొరకు యోగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి గంటసేపు యోగాభ్యాసం చేయాలని సూచించారు. యోగా శిక్షకుడు యువరాజు మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి శోభా విద్యార్థుల చేత యోగా చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని తాము స్వయంగా యోగా చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సిహెచ్ రాంబాబు జి భాస్కర్ అరుణ వి మాధవి రెడ్డి బి హేమలత వి సలోమి ఐ భాగ్యశ్రీ సిహెచ్ నరసయ్య బి నవమి నీరద కే వాణి డి జనార్దన్ రెడ్డి ఎం మహేందర్ రెడ్డి ఆర్ శ్రవణ్ కుమార్ వి అరుణకుమారి కే సత్యనారాయణ,ఎమ్ నాగలక్ష్మి ఎన్ వెంకటయ్య సవిత శ్రీమతి కమల మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే ఆయుధాల గూర్చి వివరించిన.. ఎస్సై దీకొండ రమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశండ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కేసుల దర్యాప్తులో.. పోలీసులు ఉపయోగించే ఆయుధాలను వివరించారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,, రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకు గాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేది వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, మరియు ఎవరైనా మత్తుపార్థాలు ఉత్పత్తి చేయడం తయారుచేయడం లేదా సరఫరా చేయడం గురించి సమాచారం తెలిస్తే ఫిర్యాదు చేయడానికి 1908 కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ దీకొండ రమేష్, ఏఎస్ఐ లు వీరస్వామి, లక్ష్మీరాజం, హెడ్ కానిస్టేబుళ్లు దేవేందర్ కిషన్ కానిస్టేబుళు శంకర్, శివ శంకర్, రవి, హరీష్, రామకృష్ణ, రాజేందర్,రాము, రజిత, ధనలక్ష్మి, సుస్మిత, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 22 జూన్ 2025



ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా

## ఉచిత వైద్య శిబిరం నిర్వహణ...

### వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా , బచ్చన్నపేట మండలం ,పడమటికేశపూర్ గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 326 మంది పైగా పాల్గొని సద్వినియోగ పరుచుకున్నరు. కార్యక్రమంలో చల్ల శ్రీనివాస్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కి మరియు ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మా గ్రామానికి మరెన్నో జరపాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ వైద్య బృందం 22 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి, గోపాల్ ,నూకల నర్సిరెడ్డి, గౌరవ సలహాదార దునుకు వేలాద్రీ గారు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాల అలవాటుతో

## భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు..






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్,యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎన్ టి పి సి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలో లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికిదూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పిల్లలకు యోగా సాధన వలన ఉపయోగాలు, యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు మానసికంగా శారీరకంగా దృడంగా ఉంటామని తెలిపారు. సీపీ తో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు సాధన చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్ బాబు, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో బజన కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 21: మెదక్ జిల్లా. శివంపేట మండలం, చెన్నాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయం వద్ద ప్రతి శనివారం రోజున రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు గ్రామ భజన మండలి బృందం ఆధ్వర్యంలో భక్తి పాటలతో, భజన వాయిద్యాలతో, అంగరంగ వైభవంగా భజన బృందం సభ్యులు అయినటువంటి సత్తిరెడ్డి, బోల్ల మల్లేశా, ఎరుకల బిక్షపతి, మన్నే మల్లేశా, కురుమ వెంకటేశ, గొల్ల కొమురయ్య, సాకలి రాములు, కురుమ బాబు, కురుమ ఆంజనేయులు, ఎరుకలి సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

## యోగేంద్ర కార్యక్రమంలో నిర్వహించారుసెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్,



ప్రజా గొంతుక న్యూస్ పోలవరం. పోలవరం యోగేంద్ర సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పోలవరం. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ థెరిసాఅద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది.



## యోగ తోనే ఆరోగ్యమైన జీవితం..

### బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలం ,పోచన్నపేటలో శివాలయం లో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో యోగ నిర్వహించడం జరిగింది. అలాగే నరేంద్ర మోడీ పదకొండ సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి గురించి తెలియజేస్తూ గ్రామంలో ఉన్న ప్రజలకు కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి ,మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, బిజెపి మండల కన్వీనర్ గణేష్, నాయకులు రవీంద్ర చారి, వెంకటేష్, రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## యోగ ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెంచుతుంది.. ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంశరీరాన్ని ఆరోగ్యంగా, మనసును ప్రశాంతంగా ఉంచే శక్తివంతమైన సాధనమే యోగా అని అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పోలీస్ స్టేషన్ పోత్కపల్లి ఆవరణలో యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,,యోగ వలన అనేకమైన ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పురాతనము నుండి మన ఋషులు అనేకమైన విజయాలు సాధించే అవకాశం ఉంటుందని, ఆత్మస్థైర్యంతో ఏదైనా సాధించవచ్చని మన పూర్వీకులు నిరూపించారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓ దళిత జర్నలిస్టుపై అక్రమ కేసు పెట్టించే ప్రయత్నం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజకవర్గ, ఈనెల 19 గురువారం నాడు హ్యూమెన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుసైని,జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రోటోకాల్,విషయంలో అధికారులను పక్కనపెట్టి వివిధ హెూదాలో ఉన్న నాయకులకు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇది చట్టంలో ఎక్కడ లేదు అంటూ ఖండించడం జరిగింది.ఇట్టి వార్తను మీ పత్రికల్లో ప్రచురించండి అంటూ జర్నలిస్టులను కోరగా దీనికి సంబంధించి కొందరు జర్నలిస్టులు,ఇట్టి వార్త ఆయా దినపత్రికలలో ప్రచురించడం జరిగింది. ఇట్టి వార్తలు చూసి రెచ్చిపోయి వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలకు నేనొక్కడినే మార్కెట్ కమిటీ చైర్మన్,గా కొనసాగుతున్నట్టు అట్టి వార్త కవర్ చేసిన జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ,బెదిరింపులకు గురి చేస్తున్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కి కు ఫిర్యాదు చేయడం జరిగింది.అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ,ఒక జర్నలిస్టు సమాజంలో జరుగుతున్న అన్ని సమస్యలపై వార్తలు రాస్తారు. అదేవిధంగా వ్యక్తిగతంగా ఎవరైనా వివిధ అంశాలపై మా వార్త కవర్ చేయాలి.కోరితే అందరి వార్తలు కవర్ చేస్తాం అవతలి వాళ్ల కూడా మీలాగే రెచ్చిపోయి వార్త రాసిన ప్రతి జర్నలిస్టును బెదిరింపులకు పాల్పడుతూ...కేసులు పెట్టుకుంటూ పోతే జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉండదు అన్నారు.మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక మంచి పనులు చేసినప్పటికీ వారి నుండి చిన్న చిన్న తప్పులు వెలికి తీసి ప్రతిరోజు పేపర్లలో మా బొమ్మ పడాలని రోడ్లపై కూర్చొని నానా హంగామా చేశారు.వ్యక్తిగతంగా ఒక్కొక్కరిని ఉద్దేశించి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడారు.ఏమీ జరగకపోయినా రోడ్లపై కూర్చొని అప్పట్లో ఓ ఎమ్మెల్యేను సైతం మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారు గాని ఇప్పుడు అందర్నీ ఉద్దేశించి రాసిన వార్తను మీపై రుద్దుకొని మండలంలో నన్ను ఎవరు ఆపేది ఈ మండలానికి నేనే రాజు నేనే మంత్రి అన్నట్టు వ్యవహరిస్తున్నారు ఇది ఎంతవరకు కరెక్ట్ అంటూ వారు ప్రశ్నించారు.జర్నలిస్టులు అన్న తర్వాత ఎవరు వార్త రాయమని చెప్పినా మేము వార్త రాస్తాం అంతమాత్రాన బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై కేసులు పెట్టించే ప్రయత్నం సిగ్గుచేటు అన్నారు. అధికార మదంతో మండల స్థాయి పదవితో జర్నలిస్టులపై రౌడీయిజం చెలాయించే వారిపై చర్యలు తీసుకునేంత వరకు ఊరుకునేది లేదంటూ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల ప్రెస్ క్లబ్ 1 కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు గరికపాటి మోహన్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో కలిసి యోగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని తెలియజేస్తూ, యోగాను కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా, మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీవాసులు, రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, పట్టాభిరామ్, ప్రభాకర్, ఆకుల లక్ష్మణ్, జితేందర్, గణేష్ ముదిరాజ్, మహేష్ యాదవ్, రాము, శ్రీనివాస్, కృష్ణ, కిషోర్, మొదలగు వారు పాల్గొన్నారు

## నిత్య నరకంగా మారిన హాఫీజ్ పేట్ - చందానగర్ మంజీర పైప్ లైన్ రోడ్డు




శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 21 (ప్రజాగొంతుక) : నిత్యం నరకయాతన పడుతూ వేలాది మంది వాహనదారులు ఉద్యోగాలకు వెళ్లాలన్నా, బయటకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలన్న, చదువుకునే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా రోడ్ల పరిస్థితి బాగు లేక నరకం చూస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ నాయకత్వంలో, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ గారి సమక్షంలో, డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షతన శనివారం హాఫీజ్పేట్ మంజీరా రోడ్డు నుండి చందానగర్ మున్సిపల్ కార్యాలయం వరకు ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ, వేసవికాలం మొత్తం విశ్రాంతి తీసుకుని బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను భారతీయ జనతా పార్టీ భుజాలపై వేసుకొని సమస్యల పరిష్కార దిశగా ప్రజా పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. వృ, మని భూషణ్, జితేందర్, రమణయ్య, శ్రీనివాస్, గణేష్, సత్యనారాయణ రాజు, రామరాజు, కేశవులు, నర్సింగ్ యాదవ్, సింధూ రెడ్డి, పద్మ, వినయ, మాణిక్, లక్ష్మణ్, సురేష్, రవి, అశోక్, పృద్వి గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు